లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను..
ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా ఆధ్వర్యంలో లక్ష్యం
తెలుగు దిన/మాస పత్రిక, టివిలతోపాటు
లక్ష్యం (టివి) ఎలక్ట్రానిక్ మీడియా నందు పనిచేయుటకు రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా నందు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, మండలవారీగా విలేఖరులు కావలెను. బ్రాంచ్ మేనేజర్ల, ఆర్.సి. ఇన్‌ఛార్జ్‌లు కావలెను. ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి కెమెరామెన్స్, యాంకర్స్, వీడియో ఎడిటర్స్, పేపర్ మరియు అడ్వర్‌టైజ్‌మెంట్ డిజైనర్స్ అర్జంటుగా కావలెను.
చిన్న పత్రికల ముద్రణకు మావంతు చేయూతనిచ్చే సంకల్పంతో రాయితీతో ముద్రించగలము
మీడియా రంగం నందు అనుభవజ్ఞులైన సిబ్బందికి మాత్రమే ప్రాధాన్యత
ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
పి. శివరామ ప్రసాద్ యాదవ్
జనరల్ మేనేజర్
94946 53330
కె. శ్యామ్, రీజనల్ మేనేజర్
63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:14 సంచిక:2 సోమవారం 2-3-2026 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


# జుడీషియల్ అకాడమీకి శంఖుస్థాపన చేసిన
## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్











**అమరావతి,1 మార్చి:లక్ష్యం న్యూస్**

అమరావతి సమీపంలోని పిచ్చుకల పాలెం వద్ద జుడీషియల్ అకాడమీ నిర్మాణానికి ఆదివారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ శంఖుస్థాపన చేశారు. ఈ జుడీషియల్ అకాడమీని 165 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తుండగా దీనిలో బ్లాక్ బిలో జి ప్లస్ 3 అంతస్తులతో అకాడమిక్ బ్లాక్ నిర్మిస్తున్నారు. అదే విధంగా జి ప్లస్ 8 అంతస్తులతో హాస్టల్ బ్లాక్,జి ప్లస్ 3 అంతస్తుల్లో ఇండోర్ స్పోర్ట్స్ మరియు గెస్ట్ ఫెసిలిటీస్ కల్పిస్తున్నారు. 120 మంది బ్యాచ్ ఆఫ్ ట్రైనీ జడ్జిలకు సామర్థ్యంతో నిర్మిస్తున్నారు. మొత్తం భవన విస్తీర్ణం 2.05 లక్షల చదరపు అడుగులు.ఎపి హైకోర్టు నుండి ఈజుడీషియల్ అకాడమి 5.7 కి.మీల దూరంలో 50 మీటర్ల వెడల్పు కలిగిన మంచి రహదారి సౌకర్యం కలిగి ఉంది.బ్లాక్ ఎ జి ప్లస్ 3 అంతస్తులతో కూడిన అడ్మినిస్ట్రేటివ్ మరియు అకాడమిక్ బ్లాక్ 500 సీట్ల సామర్థ్యంతో ఆడిటోరియంతో కూడిన స్టేజ్ మరియు ప్రీ ఫంక్షన్ ఏరియ,120 సీట్లతో కూడిన సెమినార్ హాల్,70 సీట్లతో కూడిన 2 క్లాస్ రూమ్ లు,70 సీట్లతో మూట్ కోర్టు హాల్,60 సీట్లతో ఫోరెన్సిక్ ల్యాబ్ కలిగి ఉంటుంది.అంతేగాక 50 సీట్లతో కంప్యూటర్ ల్యాబ్,48 సీట్లతో లైబ్రరీ మరియు రీడింగ్ రూమ్, డైరెక్టర్ మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, జడ్జిల లాంజ్,ఫ్యాకల్టి రూమ్ మరియు కొలాబరేషన్ స్పేస్స్,హెల్తు యూనిట్ మరియు క్రెచే సౌకర్యం,3 మీటర్ల వెడల్పు కలిగిన కారిడార్స్, సెంట్రల్ లిఫ్టు వంటి ఆధునిక సౌకర్యాలు కలిగి ఉంటుంది.బ్లాక్-బి జిప్లస్ 3 అంతస్తులతో కూడిన ఈ భవనంలో రెసిడెన్షియల్ మరియు ఎమినిటీస్ సౌకర్యాలు ఉంటాయి.దీనిలో ముఖ్యంగా 108 సీట్లతో డైనింగ్ హాల్,10 సీట్ల విఐపి డైనింగ్ హాల్, పూర్తి స్థాయి సౌకర్యాలతో కూడిన కిచెన్ మరియు సర్వీస్ ఏరియా జిమ్,2 బ్యాడ్మింటన్ కోర్టు హాళ్ళు,స్క్వాష్ కోర్టు,టేబుల్ టెన్నిస్ హాల్,యోగా మరియు మెడిటేషన్ కు ప్రత్యేకంగా మల్టీ పర్పస్ హాల్ కలిగి ఉంటుంది.బ్లాక్ బి 2 జి ఫ్లస్ 8 అంతస్తులతో కూడిన భవనంలో జ్యుడీషియల్

## విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయమునకు చేరుకున్న
## భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్

**- ఘన స్వాగతం పలికిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ, ఇతర ఉన్నతాధికారులు..**

**గన్నవరం: మార్చి 01, లక్ష్యం న్యూస్**

అమరావతి, ఎన్టీఆర్ జిల్లాలో పర్యటన నిమిత్తం ఆదివారం మధ్యాహ్నం 1:35 విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయమునకు చేరుకున్న భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కు ఘన స్వాగతం లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తితో పాటు సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చి, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ దొనడి రమేష్, జస్టిస్ నినాల జయసూర్య, జస్టిస్ మహేశ్వరరావు కుంచెయం, జస్టిస్ టీసీడీ శేఖర్ విమానాశ్రయమునకు చేరుకోగా వారికి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులతో



పాటు కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి జి గోపి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, విమానాశ్రయం డైరెక్టర్ ఎం ఎల్ కే రెడ్డి, టెర్మినల్ ఇన్చార్జి అంకిత్ కుమార్, ప్రోటోకాల్ డైరెక్టర్ మోహన్ రావు, విమానాశ్రయం సిఎస్ఓ కె ధర్మేంద్ర తదితరులు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం వారు అమరావతికి బయలుదేరి వెళ్లారు.



**లక్ష్యం న్యూస్ నూతన సీఎస్ గా బాధ్యతలు తీసుకున్న సాయి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా**



**సాయి ప్రసాద్ కు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. సీఎంకు ఎక్స్ ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమితులైన విజయానంద్ కూడా సీఎం చంద్రబాబు ని మర్యాదపూర్వకంగా కలిశారు.**

## అంగన్వాడీ సిబ్బందిసంక్షేమానికి
# కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత చంద్రబాబుదే**
**- అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి**
**- అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు**
**- ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ సమస్యను పరిష్కరించాం..హోం మంత్రి అనిత.**

**అమరావతి, మర్చి 01 లక్ష్యం న్యూస్**

అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని హోంమంత్రి అనిత తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికీ, ముఖ్యంగా సీఎం చంద్రబాబుకే దక్కుతుందని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5+ స్మార్ట్‌ఫోన్లు అందజేసినట్లు తెలిపారు. ఈ స్మార్ట్‌ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు.కూటమి పాలనలో అంగన్వాడీ కేంద్రాల హాజరు శాతం 70 నుండి 96 శాతానికి పెరిగిందని ఆమె తెలిపారు. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ సమస్యను కూడా ప్రభుత్వం పరిష్కరించిందని, 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో



రూ.20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే గ్రాట్యుటీ చెల్లింపులకు చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలకు టీవీలు, ఆర్వో యంత్రాలు, టాయిలెట్ సౌకర్యాలు కల్పించడంతో పాటు టీచర్లు, ఆయాలకు వేసవిలో 15 రోజుల సెలవులు మంజూరు చేసినట్లు చెప్పారు. చిన్నారుల అభివృద్ధికి ఆటవస్తువులు, పాఠ్య చార్టులు, ఇండక్షన్ స్టవ్‌లు, నాణ్యమైన వంట పాత్రలు అందజేసినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని, మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్‌గా పదోన్నతి కల్పించి పూర్తి స్థాయి వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. అదనంగా 5,000 మంది అంగన్వాడీ సహాయకులను నియమించనున్నట్లు చెప్పారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన 9 డిమాండ్లను ఇప్పటికే పరిష్కరించామని, వేతనాల పెంపు అంశాన్ని కూడా సాధ్యమైనంత త్వరగా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దెబ్బతీసి వెళ్లిందని ఆరోపించిన మంత్రి, వారు చేసిన అప్పులకు రాష్ట్రానికి వస్తున్న ఆదాయంతో పాటు మరిన్ని అప్పులు తెచ్చి వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొన్నదని విమర్శించారు. అయినప్పటికీ ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు చెల్లిస్తూ ఉద్యోగులకు భరోసాగా నిలుస్తున్నది కూటమి ప్రభుత్వమేనని హోంమంత్రి అనిత తెలిపారు.

## ఇరాన్ పై దాడులను ఖండించిన చైనా, రష్యా..



**లక్ష్యం న్యూస్**ఇజ్రాయిల్-యూఎస్ చేస్తున్న దాడులపై చైనా రష్యా స్పందించాయి. ఖమేనీని హత్య చేయడం నైతికత కాదని తెలిపాయి.చర్చలు జరుగుతున్న సమయంలో ఇరాన్‌పై దాడులు చేయడం సరికాదంటూ ఖండించాయి. ఇరాన్ సార్వభౌమాధికారం, భద్రతను ఉల్లంఘించడమేనని. ఐక్యరాజ్య సమితి సూత్రాలను తుంగలో తొక్కారని చైనా అభిప్రాయం వ్యక్తం చేసింది. అలాగే ఇరాన్‌లో పాలనను మార్చాలనుకోవడం సరికాదంది. దాడులను వెంటనే ఆపాలని విజ్ఞప్తి చేసింది. చర్చలకు తిరిగి రావాలని తాము కోరుతున్నామని చైనా పిలుపునిచ్చింది.మరోవైపు ఇజ్రాయిల్-యూఎస్‌పై ఇరాన్ సైతం భీకర దాడులు చేస్తోంది. అటు గల్ఫ్ కంట్రీస్‌పైనా దాడులు చేస్తోంది. ప్రస్తుతం యూకేలోని సైప్రస్‌పై మిస్సైల్స్‌ను ఇరాన్ ప్రయోగించింది. ఈ దాడిని యూకే అధికారికంగా ధృవీకరించింది



శ్రీవారిని దర్శించుకున్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్

## రూ. 50 వేల కోట్ల పెట్టుబడులు
# త్వరలో ఓర్వకల్లు కు..

**ఓర్వకల్లు లక్ష్యం న్యూస్**

ఓర్వకల్లు వాసులకు మంత్రి టీజీ భరత్ తీపి కబురు అందించారు. త్వరలో రూ. 50 వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.కర్నూలులో మెగా ఈ.ఎస్.ఎం. ర్యాలీకార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టీజీ భరత్ఓర్వకల్లుకు రూ.50 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల పిల్లలకు ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ పార్క్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. రిలయన్స్ సంస్థ ఓర్వకల్లులో అతిపెద్ద బేవరేజెస్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ అతిపెద్ద బేవరేజెస్ ప్లాంట్‌ను త్వరలో అంబానీ వచ్చి ప్రారంభిస్తారని స్పష్టం చేశారు. రిలయన్స్ సంస్థ ద్వారా 4 వేలమందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పారు. కర్నూలులో టీజీవీ సంస్థల తరుపున సేవా కార్యక్రమాలు చేస్తున్నామని టీజీ భరత్ పేర్కొన్నారు.ఇక ఇరాన్-ఇజ్రాయిల్, అమెరికా మధ్య యుద్ధంపై జరుగుతున్న వేళ భారత



సైన్యంపై మంత్రి టీజీ భరత్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత సరిహద్దులో సైన్యం చేస్తున్న కృషి వల్లే దేశం ప్రశాంతంగా ఉందన్నారు. ప్రజలకు రక్షణ నిలబడిగా సైనికుల సేవలకు వెలకట్టలేమని తెలిపారు. సైనికులు, వారి కుటుంబాలకు ఎలాంటి సమస్యలు ఉన్నా మనం పరిష్కరించాలని టీజీ భరత్ పిలుపునిచ్చారు.

## ఆరోగ్యశ్రీని చంపే కుట్ర..

**లక్ష్యం న్యూస్**రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు."2.5 లక్షల ఆరోగ్య బీమా పచ్చి మోసం. యూనివర్సల్ హెల్త్ స్కీమ్ అంతా బూటకం. ఇది ఆరోగ్యశ్రీని పూర్తిగా చంపే కుట్ర. పేదోడి సంజీవనిని ప్రైవేట్ పరం చేసేందుకే ఖజానా అంటూ డ్రామాలు. వైద్యం మీద ప్రభుత్వ భరోసాను లేకుండా చేస్తున్నారు. ప్రైవేట్ భీమా పేరుతో ఆరోగ్యశ్రీని భ్రష్టు పట్టిస్తున్నారు. ఉద్దేశ్య పూర్వకంగా ఆరోగ్యశ్రీని అనారోగ్య శ్రీగా మార్చుతున్నారు. ప్రైవేట్ భీమా భారం తప్పా, లాభం లేదని తెలిసినా చంద్రబాబుకి ఖజానా మీద ప్రేమ చావడం లేదు. ట్రస్ట్ విధానంలోనే ఆరోగ్యానికి భరోసా అని తెలిసినా ఇన్స్యూరెన్స్ కంపెనీలకు రాష్ట్ర ఖజానా దోచిపెట్టాలని చూడటం దుర్మార్గం.ఖర్చును ట్రస్ట్ చెల్లించడం ఏంటి?..పేద ప్రజల ప్రాణాలు కాపాడే ఆరోగ్యశ్రీపై ఇన్ని కుట్రలు ఎందుకు?. ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారు?. ఏడాదికి ఆరోగ్యశ్రీ కింద రూ.4వేల కోట్లు చెల్లింపులకు మనసు రాని ప్రభుత్వానికి, ఇన్సూరెన్స్ కంపెనీలకు ముందే దోచిపెట్టడానికి వేల కోట్లు ఎక్కడ నుంచి వస్తాయి?. ప్రభుత్వం అమలు చేసే ఆరోగ్యశ్రీ విధానాలకు, ప్రైవేట్ భీమా పెట్టే కండిషన్లకు పొంతన ఎక్కడిది?. రూ.2.5 లక్షల లోపు ఆరోగ్య బీమా ఏంటి.. ఆపై ఖర్చును ట్రస్ట్ చెల్లించడం ఏంటి? ప్రైవేట్ బీమా అమలు చేసిన రాష్ట్రాలు ప్రభుత్వ ట్రస్ట్ విధానానికి మార్చుకుంటుంటే, ట్రస్ట్ విధానంలో నడిచే మన రాష్ట్రంలో ప్రైవేట్ బీమాను ప్రారంభించడంలో ఆంతర్యం ఏంటో చంద్రబాబు చెప్పాలి. ఆరోగ్యశ్రీ కాదని ప్రైవేట్ బీమా పెట్టడం ద్వారా జరిగే లాభం ఏంటో సమాధానం చెప్పాలి.రూ.3 వేల కోట్లను తక్షణం విడుదల చేయాలి..పేదల ఆరోగ్య సంజీవని ఆరోగ్యశ్రీ. దివంగత నేత డాక్టర్ వైఎస్సార్ మానస పుత్రిక ఈ పథకం. ఆరోగ్యశ్రీ పేద కుటుంబాలకు మరో పునర్జన్మ. ఎంత పెద్ద జబ్బు చేసినా ప్రాణానికి భరోసా. వెంటనే ఆరోగ్య




శ్రీ పథకాన్ని ప్రైవేట్‌కి లింక్ పెట్టే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. ట్రస్ట్ విధానంలోనే ప్రభుత్వమే ఆరోగ్యశ్రీ పథకాన్ని నడపాలి. ఆసుపత్రులకు బకాయిలు పడ్డ రూ.3 వేల కోట్లను తక్షణం విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల పేర్కొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
సోమవారం 2-3-2026

# సంపాదకీయం

## ప్రపంచాన్ని కుదిపేస్తున్న ఎప్ స్టీన్ ఫైల్స్

జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైల్స్‌తో ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారులు, రాజకీయ నాయకులు, దేశాల అధ్యక్షులు, కంపెనీల అధినేతలు వణికిపోతున్నారు. ఎప్‌స్టీన్ కేసు మళ్లీ ప్రపంచాన్ని కుదిపేస్తోంది. గతంలోనే అంతర్జాతీయంగా పెద్ద చర్చకు దారితీసిన ఈ వ్యవహారం.. ఇప్పుడు కొత్తగా వెలుగులోకి వస్తున్న ఫైల్స్‌తో మరోసారి ప్రభావం చూపుతోంది. ప్రముఖ వ్యాపార, విద్యా, రాజకీయ రంగాలకు చెందిన వ్యక్తుల పేర్లు బయటకు రావడం, ఆ తర్వాత రాజీనామాల పరంపర మొదలవడం.. ఇది సాధారణ పరిణామం కాదు. ప్రపంచ స్థాయి సంస్థల విశ్వసనీయత, నైతిక ప్రమాణాలపై గంభీరమైన ప్రశ్నలను లేవనెత్తే పరిణామంగా ఇది మారింది. ఈ సందర్భంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూ ఈ ఎఫ్) సీఈవో బోర్జ్ బ్రెండే రాజీనామా అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రపంచ ఆర్థిక విధానాలను ప్రభావితం చేసే ప్రముఖ వేదికకు నాయకత్వం వహిస్తున్న వ్యక్తి.. ఇలాంటి ఆరోపణల నడుమ తప్పుకోవడం సంస్థపై నేరుగా ప్రభావం చూపే అంశం. అమెరికా న్యాయ శాఖ విడుదల చేసిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో బ్రెండే పేరు ప్రస్తావించబడడం.. ఆయన ఎప్‌స్టీన్‌తో భేటీ అయినట్లు ఆధారాలు బయటపడడం ఈ పరిణామానికి కారణమయ్యాయి. దర్యాప్తు కొనసాగుతున్న సమయంలోనే ఆయన రాజీనామా చేయడం.. నైతిక బాధ్యతగా భావించవచ్చు. అయితే తన రాజీనామా లేఖలో ఈ అంశాన్ని నేరుగా ప్రస్తావించకపోవడం సందేహాలకు తావిస్తోంది. ఇది కేవలం ఒక వ్యక్తి రాజీనామా కథ కాదు. హార్వర్డ్ మాజీ అధ్యక్షుడు లారెన్స్ సమ్మర్స్, నోబెల్ గ్రహీత రిచర్డ్ ఆక్సెల్, గోల్డ్‌మన్ శాక్స్ లీగల్ ఆఫీసర్ క్యాథీ రుమ్లెర్, హయత్ హోటల్స్ వారసుడు థామస్ ప్రిట్జ్కర్, డీపీ వరల్డ్ చైర్మన్ సుల్తాన్ అహ్మద్ , నార్వే అంబాసిడర్ మోనా వంటి ప్రముఖులు కూడా ఈ వివాదంతో తమ పదవులను వదులుకోవడం.. ఈ వ్యవహారం ఎంత విస్తృతంగా ఉందో తెలియజేస్తోంది. వ్యాపార దిగ్గజాలు, విద్యావేత్తలు, ప్రభుత్వ అధికారుల వరకు విస్తరించిన ఈ సంబంధాల నెట్‌వర్క్, అంతర్జాతీయ స్థాయిలో ఆందోళనకు కారణమవుతోంది ఈ పరిణామాల వల్ల ప్రధానంగా మూడు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. మొదటిది ప్రపంచ ఎలైట్ వర్గాల మధ్య ఉన్న సంబంధాల స్వభావం. రెండవది నైతిక బాధ్యత అనే అంశం. మూడవది సంస్థల పారదర్శకతపై ఉన్న నమ్మకం. ఎవరైనా చట్టపరంగా తప్పు చేశారనే విషయం నిరూపించబడకపోయినా.. ప్రజా విశ్వాసాన్ని కాపాడుకోవడానికి నాయకులు రాజీనామా చేయాల్సిన పరిస్థితి రావడం.. నేటి ప్రపంచంలో నైతిక ప్రమాణాలు ఎంత కీలకమో చూపిస్తోంది. ప్రత్యేకంగా వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వంటి సంస్థల విషయంలో ఈ అంశం మరింత ప్రాముఖ్యం సంతరించుకుంటుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకునే వేదికగా ఉన్న ఈ సంస్థపై ప్రజలకు నమ్మకం ఉండాలి. అందుకే ఏ చిన్న వివాదం కూడా పెద్ద ప్రభావం చూపే అవకాశం ఉంది. బ్రెండే స్థానంలో తాత్కాలికంగా అలోయిస్ జ్వింగీ బాధ్యతలు చేపట్టడం, సంస్థ కొనసాగింపుకు అవసరమైన చర్యగా కనిపిస్తున్నా, దీర్ఘకాలికంగా సంస్థ ప్రతిష్ఠను పునరుద్ధరించడం పెద్ద సవాలుగా మారింది. అదే సమయంలో ఈ ఫైల్స్ విడుదలలో పారదర్శకత ఎంత వరకు ఉందనే ప్రశ్న కూడా లేవనెత్తబడుతోంది. దర్యాప్తు వివరాలు పూర్తిగా బయటకు రాకపోవడం.. సమాచారం గోప్యంగా ఉంచడం ఇవి మరోవైపు అనుమానాలను పెంచే అంశాలు. ప్రజలకు పూర్తి నిజాలు తెలియజేయకపోతే, ఊహాగానాలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. మొత్తం మీద ఎప్‌స్టీన్ ఫైల్స్ వ్యవహారం ఒక వ్యక్తి లేదా కొన్ని రాజీనామాలకే పరిమితం కాదు. ఇది ప్రపంచ ఎలైట్ వ్యవస్థలో ఉన్న బలహీనతలను బహిర్గతం చేస్తున్న సంఘటనగా చూడాలి. సంస్థల విశ్వసనీయత, నాయకుల నైతిక బాధ్యత, పారదర్శకత ఈ మూడు అంశాలు భవిష్యత్తులో మరింత కఠినంగా పరీక్షించబడే అవకాశం ఉంది. ఈ పరిణామాలు గ్లోబల్ స్థాయిలో పరిపాలనా విధానాలపై, నాయకత్వ ప్రమాణాలపై కొత్త చర్చలకు దారి తీస్తున్నాయి.ఎప్పుడు ఎవరి బాగోతం బయట పడుతుందో అర్థం కాని పరిస్థితి. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ ఇప్పటికే తప్పు అంగీకరించాడు. ఇక డొనాల్డ్ ట్రంప్ కూడా ఇందులో ఉన్నాడు. అయితే తాజాగా బయటపడిన ఈ ఫైల్స్ కారణంగా పలు కంపెనీల దిగ్గజాలు కూడా ఉన్నారు. వీరు రాజీనామా బాట పడుతున్నారు. తాజాగా వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సీఈవో బోర్జ్ బ్రెండే తన పదవికి రాజీనామా చేశారు, దవోస్ సమ్మిట్‌ల సంస్థకు ఇది భారీ దెబ్బ. హార్వర్డ్ యూనివర్సిటీ మాజీ అధ్యక్షుడు లారెన్స్ సమ్మర్స్, నోబెల్ బహుమతి విజేత రిచర్డ్ ఆక్సెల్ కూడా బాధ్యతల నుంచి వైదొలిగారు. ఈ ముగ్గురూ ఎప్‌స్టీన్ ఈవెంట్స్‌లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.వాల్ స్ట్రీట్ జెయింట్ గోల్డ్‌మన్ సాక్స్‌లో చట్టపరమైన విభాగం హెడ్ క్యాథీ రూమ్లెర్, హయాత్ హోటల్స్ వారసుడు థామస్ ప్రిట్జ్కర్ తమ స్థానాలు వదులుకున్నారు. గ్లోబల్ పోర్ట్ ఆపరేటర్ డీపీ వరల్డ్ చైర్మన్ సుల్తాన్ అహ్మద్ బిన్ సులాయెం, నార్వే అంబాసిడర్ మోనా జుహేనీ కూడా రాజీనామా చేశారు. ఈ లిస్ట్ రోజుకొకకొనసాగుతోంది, ఫైనాన్షియల్ మార్కెట్లలో అనిశ్చితి పెరుగుతోంది.ఎప్‌స్టీన్ డాక్యుమెంట్స్‌లో 170+ ప్రముఖుల పేర్లు వచ్చాయి. ఇందులో పొలిటీషియన్లు, బిజినెస్ టైకూన్లు, సైంటిస్టులు ఉన్నారు. ఈ ఆరోపణలు సెక్సువల్ ట్రాఫికింగ్, ఇన్‌ఫ్లుయెన్స్ ఫెడ్లింగ్‌కు సంబంధించినవి. ఫైనల్ కోర్ట్ ఆర్డర్‌తో ఈ ఫైల్స్ పబ్లిక్ డొమైన్‌లోకి వచ్చాయి, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ రాజీనామాలు చటమనీనీ ఉద్యమం తర్వాత ఎలైట్ అకౌంటబిలిటీకి కొత్త ఎపాక్‌ను ప్రారంభిస్తున్నాయి. డబ్ల్యూఈఎఫ్ విశ్వసనీయత క్షీణించడంతో గ్లోబల్ పాలసీ చర్చలు ప్రభావితమవుతాయి. హార్వర్డ్‌లో నాయకత్వ షేకప్ విద్యా రంగంలో పరిణామాలకు దారితీస్తుంది. ఫైనాన్షియల్ రంగంలో గోల్డ్‌మన్ సాక్స్ షేర్లు 5 శాతం పడిపోయాయి, మార్కెట్ అనిశ్చితి పెరిగింది.

# జుడీషియల్ అకాడమీకి శంఖుస్థాపన చేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్



(మొదటిపేజీ తరువాయి )

అధికారులు మరియు ట్రైనీలకు రెసిడెన్షియల్ ఎకామిడేషన్,98 సీట్లతో టిఫికల్ హాస్టల్ యూనిట్, 5 సూట్ రూమ్ లు,ప్రతి అంతస్తులో లాంజ్ స్పేస్,ప్యాంట్రీ మరియు యుటిలిటీ సౌకర్యాలు కల్పించబడి ఉంటాయి.

బ్లాక్ బి 3 జి ప్లస్ 1 అంతస్తులతో కూడిన భవనంలో స్విమ్మింగ్ పూల్ మరియు పార్కింగ్, సపోర్టింగ్ స్టాఫ్ వసతి సౌకర్యాలు ఉంటాయి.పార్కింగ్ ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించి బేస్మెంట్ పార్కింగ్,రెండు జోన్లలో ద్విచక్ర వాహనాల పార్కింగ్, సైక్లింగ్ మరియు వాకింగ్ ట్రాక్ ఉంటాయి.డ్రైవర్స్ డార్మిటరి, రెండు సర్వీస్ క్వార్టర్స్ ఉంటాయి.ఈకార్యక్రమంలో సుప్రీంకోర్టు ప్రధాన





న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,సుప్రీంకోర్టు



న్యాయమూర్తులు జస్టిస్ జెకె మహేశ్వరి,జస్టిస్ పిఎస్ నర్సింహ,జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా,జస్టిస్ ఎస్వీఎన్ భట్టి,జస్టిస్ జోయ మాల్య బాగ్చి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్,ఇతర న్యాయమూర్తులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్,జిఏడి ముఖ్య కార్యదర్శి శ్యామల రావు,ఎంఏయుడి ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్,గుంటూరు జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా ఇతర అధికారులు, పలువురు జుడీషియల్ అధికారులు పాల్గొన్నారు.అంతకు ముందు జుడీషియల్ ఎకాడమీ మరియు అమరావతి రాజధాని అభివృద్ధి పనులపై రూపొందించిన ఆడియో వీడియో డాక్యుమెంట్ ను తిలకించారు

# బీఆర్ నాయుడితో తక్షణం రాజీనామా చేయించాలి

తాడేపల్లి: లక్ష్యం న్యూస్

చంద్రబాబు నాయుడు తాను చెప్పుకున్నట్టు నిజంగా శ్రీవారి భక్తుడే అయితే అశ్లీల వీడియోలతో అడ్డంగా దొరికిపోయిన బీఆర్ నాయుడిని తక్షణం టీటీడీ చైర్మన్ పదవి నుంచి తొలగించాలని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పదవికి బీఆర్ నాయుడు అనర్హుడని చెప్పినా చంద్రబాబు నియమించాడని, ఏడాదిన్నరగా కొండపై ఆలయ పవిత్రతను మంటగలిపే కార్యక్రమాలు చేస్తున్నాడని ఆధారాలతో సహా బయటపెడుతున్నా చూస్తూ ఊరుకున్నాడని చెప్పారు. చివరికి బీఆర్ నాయుడి అశ్లీల వీడియో బయటకొచ్చిన మరుక్షణమే ఆయనతో రాజీనామా చేయించకుండా డీప్ ఫేక్ వీడియో పేరుతో పోలీసులకు ఫిర్యాదు చేయించి కాపాడే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని భూమన మండిపడ్డారు. ఈ వీడియో చూసి హిందూ సమాజం మొత్తం ఒక్కసారిగా నిర్ఘాంతపోయిందని, సోషల్ మీడియాలో శ్రీవారి భక్తులు దుమ్మెత్తి పోస్తున్నా చంద్రబాబు ఆయన్ను కాపాడాని చూడటం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. శ్రీవారికి సేవ చేసుకునే అవకాశం దక్కితే అదృష్టంగా భావించకుండా ఆలయంలో రాజకీయాలు చేస్తూ వైయస్ జగన్ గారిని రాజకీయంగా లేకుండా చేయాలని బీఆర్ నాయుడు కుట్రలు చేశాడని భూమన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆయన సతీమణిపై కూడా నిందలు మోపి వారిని హిందూ వ్యతిరేకులుగా చిత్రీకరించాలని చూసిన కుట్రలకు ఆ దేవదేవుడే ఈ కఠిన శిక్ష వేశాడని విశ్లేషించారు. ఇకనైనా దేవుడిని రాజకీయాల్లోకి లాగడం ద్వారా లబ్ధిపొందాలనుకునే వారు ఒళ్లు దగ్గర పెట్టుకుంటే మంచిదని భూమన కరుణాకర్ రెడ్డి హెచ్చరించారు.

**ఆయన ఇంకా ఏమని మాట్లాడారంటే...**

**ఆలయ పవిత్రతను మంటగలిపాడు**

అనైతిక చర్యలకు పాల్పడే వ్యక్తిని టీటీడీ పాలక మండలి చైర్మన్ పదవిలో కూర్చోబెట్టారని బీఆర్ నాయుడు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన నాటి నుంచి చెబుతూ వచ్చాం. ఆ పదవిని బీఆర్ నాయుడికి ఆ పదవిని అప్పగించడం టీటీడీ ప్రతిష్టను దిగజార్చడమేనని పలుమార్లు హెచ్చరించినా ప్రభుత్వం పెడచెవిన పెడుతూ వచ్చింది. బీఆర్ నాయుడు బాధ్యతలు చేపట్టాక దేవస్థానం చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా కొండపై ఎన్నో అనైతిక కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆధారాలతో సహా నిరూపించాం. ఆలయ పవిత్రతను మంటగలిపేలా ఆయన మనుష్యులు వ్యవహరిస్తున్నారని చెప్పినా చంద్రబాబు ప్రభుత్వానికి చీమకుట్టయినా అనిపించలేదు. ఇప్పుడు 70 ఏళ్లకు పైబడిన వయసులో ఆలయ చైర్మన్ బీఆర్ నాయుడు పర స్త్రీతో చనువుగా ఉంటున్న వీడియోలు సోషల్ మీడియాలో ఒక్కసారిగా వైరల్ అయ్యాయి. ఇలాంటి వ్యక్తిని టీటీడీ చైర్మన్‌గా చంద్రబాబు ఎలా నియమించాడని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న స్వామి వారి భక్తులు అసహ్యించుకుంటున్నారు. చైర్మన్ ఆఫీసులో కూడా ఇలాంటి కార్యక్రమాలే చేస్తున్నాడా? అని సోషల్ మీడియాలో చర్చించుకుంటున్నారు. బ్రిటీష్ కాలం నుంచి చూసినా టీటీడీ పాలక మండలి చరిత్రలో ఎప్పుడూ చూడని దారుణం ఇది.

**చంద్రబాబు నిజంగా శ్రీవారి భక్తుడే అయితే..**

వేంకటేశ్వర స్వామి తన ఇంటి దైవమని నిద్ర లేస్తూనే ముందుగా స్వామివారిని స్మరించుకుంటానని చెప్పుకునే చంద్రబాబు.. ఇలాంటి వ్యక్తిని ఆలయ పాలక మండలి చైర్మన్‌గా నియమించి పెద్ద తప్పు చేశానని బీఆర్ నాయుడు రాసలీలల వీడియోలు చూశాకైనా తెలుసుకోవాలి. ఈ వీడియోలు చూసి హిందూ సమాజం ఒక్కసారిగా నిర్ఘాంతపోయింది. ఆయన బీఆర్ నాయుడు కాదు.. బీఆర్ కామ నాయుడు అని మాట్లాడుతున్నారు. చేసిన తప్పుకి క్షమాపణలు చెప్పి పదవి నుంచి తప్పుకోవాల్సిందిపోయి వైయస్ఆర్‌సీపీ నాయకులు ఏఐ ద్వారా తన డీప్ ఫేక్ వీడియోలు సృష్టించారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తన సోషల్ మీడియా హ్యాండిల్‌లో పోస్టు చేశాడు. ఈ వీడియో ఏఐ టెక్నాలజీతో చేసిన వీడియో కాదని నిపుణులు నిర్ధారించిన తర్వాతనే నేను మీడియా ముందుకొచ్చి మాట్లాడుతున్నాను. కానీ తనకు ఎలాంటి అపరాధభావం లేకుండా వైయస్ఆర్‌సీపీ మీద నిందలు మోపడం అనైతికం. సరిగ్గా 18 ఏళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గవర్నర్ కి చెందిన ఇలాంటిదే ఒక వీడియో వచ్చినప్పుడు ఆయన తన పదవికి రాజీనామా చేసి రాష్ట్రం వదిలి వెళ్లిపోయాడు. మా హయాంలో ఎస్వీబీసీ భక్తి ఛానెల్‌కి అధ్యక్షుడిగా ఉన్న పృథ్వీకి చెందిన అశ్లీలమైన ఆడియో బయటకొచ్చినప్పుడు కూడా వెంటనే రాజీనామా చేయించాం. చంద్రబాబుకి నిజంగా శ్రీవారి మీద అచంచలమైన భక్తి భావమే ఉంటే తక్షణమే బీఆర్ నాయుడుతో పదవికి రాజీనామా చేయించాలి.

**బీఆర్ నాయుడు అరాచకాలకు దేవుడు వేసిన శిక్ష**

దేవుడిని అడ్డం పెట్టుకుని ఏడాదిన్నర కాలంగా బీఆర్ నాయుడు చేస్తున్న అరాచకాలకు ఆ దేవదేవుడే కఠిన శిక్ష వేశాడు. వైయస్ జగన్ గారిని హిందూ వ్యతిరేకిగా చిత్రీకరించాలని చేసిన పన్నాగాలకు, ఆయన సతీమణిపై చేసిన తప్పుడు ప్రకటనలకు దేవుడు గట్టిగా బుద్ధి చెప్పాడు. బీఆర్ నాయుడి వీడియోలు, ఫొటోలు బయటకు రావడం స్వామి వారి కోపోద్రేహానికి నిదర్శనం. సీబీఐ సిట్ చార్జిషీట్ లో చేసిన సూచనలనే శిరోధార్యంగా భావించి ఏకే సింఘాల్‌ని బదిలీ చేసిన చంద్రబాబు.. బీఆర్ నాయుడు చేసిన ఘోరానికి ఏం శిక్ష విధిస్తాడోనని రాష్ట్ర ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. ఇంకా మౌనంగా ఉన్నారంటే ఆయన




చేసిన తప్పులకు మీరు మద్దతు ఇస్తున్నారనే సందేశం ప్రజలకు ఇచ్చినట్టవుతుంది. గతంలో అచ్యుత దేవరాయులు చక్రవర్తిగా ఉన్న సమయంలో తిరుమల ప్రధాన అర్చకుడిగా ఉన్న సిరిఅప్పన్ అనైతిక కార్యక్రమాలకు పాల్పడుతున్నాడని ఆలయం ముందరే వధించిన చరిత్ర గురించి చంద్రబాబు తెలుసుకోవాలి. ఇప్పటికీ ఈ విషయం ఆలయ శాసనాల్లో నిక్షిప్తమై ఉంది. కావాలంటే వెళ్లి చూసి తెలుసుకోవాలి. ఇలాంటి వ్యక్తిని క్షణంలో పదవి నుంచి తొలగించాల్సిందిబోయి చంద్రబాబు ఆయనతో పోలీసులకు ఫిర్యాదు ఇప్పించడం సిగ్గుచేటు. ఆదిలోనే ఆయన్ను తొలగించకపోతే రాబోయే రోజుల్లో ఇంకెన్ని వీడియోలు బయటకొస్తాయో ఆలోచించుకోవాలి. ఈ వీడియోపై చంద్రబాబు విచారణ చేయించాలి. లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని ఎవరో చెబితే వెళ్లి గుడి మెట్లు కడిగిన పవన్ కళ్యాణ్ గారు బీఆర్ నాయుడి అశ్లీల వీడియోలకు ఏం సమాధానం చెబుతాడు?

**నిన్ననే బోర్డు మీటింగ్‌లో తీర్మాణం**

తిరుమల పవిత్రతను, భక్తుల మనోభావాలను కించపరిచే వ్యక్తుల మీద కఠిన చర్యలు తీసుకుంటామని నిన్న బీఆర్ నాయుడి అధ్యక్షతన జరిగిన బోర్డు మీటింగ్ లో తీర్మానం కూడా చేశారు. బీఆర్ నాయుడి వీడియోలు ఆలయ పవిత్రతను కించపరచడం కాదా? ఈయనపై క్రిమినల్ కేసులు నమోదు చేసి పదవి నుంచి తక్షణం తొలగించాలి. దేవుడిని అడ్డం పెట్టుకుని వైయస్ జగన్ గారి రాజకీయ జీవితాన్ని నాశనం చేయాలనుకున్నవారంతా ఇప్పటికైనా ఒకసారి ఆలోచించుకుంటే మంచిది. బీఆర్ నాయుడు హిందూ ధర్మం అనే పేరుతో ఒక ఛానెల్ కూడా నడుపుతున్నాడు. దర్శనాలు చేయించి వారి దగ్గర డబ్బులు వసూలు చేసి ఆ డబ్బు ఈ ఛానెల్ బ్యాంక్ అకౌంట్‌లో వేస్తున్నాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇలాంటి వ్యక్తులు స్వామి ధర్మం, నైతిక విలువల గురించి మాట్లాడటం అంటే దయ్యాలు వేదాలు వల్లించడం లాంటిదే.

# ప్రతిక్షణం భయంగానే పీవీ సింధు





దుబాయ్‌పై ఇరాన్ దాడుల కొనసాగుతున్నాయి. ఈ దాడులతో ఆ దేశంలోని విమానాశ్రయాలను మూసివేశారు. అంతేకాదు ప్రయాణికులను సుక్షితంగా హోటల్స్‌కు తరలించారు.అయితే భారత బాడ్మింటన్ పీవీ సింధు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. యూకేలో జరుగుతున్న ఆల్ ఇంగ్లండ్ ఓపెన్-2026కు వెళ్తుండగా విమాన సర్వీసులు నిలిచిపోవడంతో ఆమె అక్కడే ఉండిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే హోటల్‌లో సురక్షితంగానే ఉన్నప్పటికీ ఆమె భయాందోళన వ్యక్తం చేశారు. “ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయం కలుగుతోంది. మేము ఉన్న విమానాశ్రయానికి దగ్గర్లోనే బాంబు పేలింది. అయితే ఎయిర్ పోర్టు సిబ్బంది అప్రమత్తమైంది. తమను దగ్గర్లోని హోటల్‌కు తరలించారు. ప్రస్తుతం తామంతా సురక్షింగా ఉన్నాం. “ అని పీవీ సింధు తెలిపారు.

# రైతుల బాధలు పట్టని కూటమి సర్కార్

తాడేపల్లి:లక్ష్యం న్యూస్ రాష్ట్రంలో రైతులు మద్దతు ధరలు లేక అల్లాడుతుంటే ప్రభుత్వం మొద్దునిద్ర పోతోందని వైయస్ఆర్‌సీపీప్రధాన కార్యదర్శి (వ్యవసాయం, రైతుల సంక్షేమం) ఎంవీఎస్ నాగిరెడ్డి మండిపడ్డారు. రెండో ప్రధాన పంట అయిన శెనగల కొనుగోలులో, ఈ-క్రాప్ పూర్తి చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు కనిపిస్తోందన్నారు. దిగుమతి సుంకాల్లేక ధరలు పడిపోతున్నా కేంద్రంపై ఒత్తిడి చేయడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. పైగా వైయస్ఆర్‌సీపీ హయాంలో రైతులకు ఏమీ చేయలేదంటూ అసెంబ్లీలో వ్యవసాయమంత్రి నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్తున్నారని ఎంవీఎస్ నాగిరెడ్డి ఆక్షేపించారు. ప్రెస్ మీట్ లో ఎంవీఎస్ నాగిరెడ్డి ఇంకేమన్నారంటే...శెనగ, మొక్క జొన్న రైతుల వెతలు పట్టని ప్రభుత్వం: రబీలో ధాన్యం తర్వాత శెనగ, మినుము ప్రధాన పంటలు. ఈ సంవత్సరం శెనగ స్థానంలో మొక్కజొన్న రెండో స్థానంలోకి వచ్చింది. రెండేళ్ల క్రితం వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండగా మేం క్వింటాలు 8 వేల రూపాయలకు అమ్ముకున్నామని రైతులు ప్రభుత్వ అనుకూల ఛానల్లో చెప్పారు. ఇక్కడ పప్పు ధాన్యాలు విదేశాల నుంచి దిగుమతి అవుతున్నప్పుడు ఏపీలో రైతులు చాలా దెబ్బతింటున్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు సీఎం అయ్యే సమయానికి శెనగలకు ధర లేదు. జమ్మలమడుగులో ఎన్నికల ప్రచార సభలో ఉండగా రైతులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు దృష్టికి ఈ సమస్య తీసుకొస్తే మద్దతు ధర కంటే ఎక్కువ ఇప్పిస్తామని చెప్పి.. ప్రభుత్వంలోకి రాగానే ఆదుకున్నాం. మా హయాంలో 2020లో శెనగలకు 60 శాతం దిగుమతి సుంకం విధించారు. 2021 లో 10 శాతం దిగుమతి సుంకం +50 శాతం అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కలిపి 60% విధించారు.. దీనితో 3 సంవత్సరాల క్రితం వరకు రైతులు క్వింటాలు 8000 రూ పైగా అమ్మి కున్నారు. 2024 మే1న వైయస్ జగన్ దిగిపోయేనాటికి దిగుమతి సుంకం సున్నా చేసేశారు. గతేడాది ఈ సుంకం 10 శాతమే వేశారు. దీంతో మద్దతు ధర కంటే 700-800 తక్కువకు అమ్ముకుని నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కేంద్ర వాణిజ్యమంత్రికి నేను, ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, అవినాష్ రెడ్డి, గురుమూర్తి లేఖ రాశాం. గతంలో ఉన్న తరహాలోనే దిగుమతి సుంకాలు విధించాలని, మద్దతు ధర పడిపోతే రైతులు నష్టపోతారని గుర్తుచేసాం. వ్యవసాయశాఖ మంత్రికి కూడా పెరిగిన ఉత్పత్తి వ్యయానికి క్వింటాకు రూ.5875 మద్దతు ధర ప్రకటించినా వెయ్యి రూపాయలు బోనస్ ఇవ్వకపోతే శెనగ రైతులు నష్టపోతారని ప్రస్తావించాం. కానీ 8 జిల్లాల్లో పండే ఇంత ప్రధాన పంట విషయం ప్రభుత్వానికి పట్టడం లేదు. అందుకే ఇప్పటివరకూ కేంద్రం దృష్టికి ఈ విషయం తీసుకెళ్లడం లేదు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
సోమవారం 2-3-2026

# సోమవారం యానాదుల సమస్యలపై ప్రభుత్వం చర్చలు



విజయవాడ,తెనాలి, మార్చి 1, ( లక్ష్యం న్యూస్ డెల్టా బ్యూరో ) యానాదులకు ప్రత్యేక యానాది కార్పొరేషన్, ఎస్టి వర్గీకరణపై విజయవాడ ధర్నా చౌక్ లో గత ఐదు రోజులుగా రాష్ట్ర యానాది సంక్షేమ సంఘం చేస్తున్న నిరసన దీక్షలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. దీనిపై యానాది సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పొన్నూరు అంకమ్మరావు మాట్లాడుతూ చర్చలకు తమకు ప్రభుత్వం నుండి ఆహ్వానం అందిందని,సోమవారం విజయవాడలో చర్చలు జరుపుతున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమ సమస్యలను, పెద్ద మనసుతో అర్థం చేసుకుని, ఏళ్ల తరబడి పేదరికంతో మగ్గిపోతున్న తమ జాతికి పరిష్కారం మార్గం చూపిస్తారనే నమ్మకం , ఆశా భావం తమకు ఉన్నదని, ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కె చిన్న పెంచలయ్య, కార్యదర్శి బ్రహ్మయ్య ఉన్నారు.

## గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలోని స్కిల్ హబ్‌లో

## ఉచిత శిక్షణా తరగతులకు దరఖాస్తుల ఆహ్వానం



**– ఉచిత స్కిల్ ట్రైనింగ్‌కు యువత ముందుకు రావాలి**
**– నైపుణ్యాభివృద్ధి ద్వారానే మెరుగైన ఉపాధి అవకాశాలు**
**– జిల్లా కలెక్టర్ శ్రీ డి.కె. బాలాజీ, ఐఏఎస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ డి.కె. బాలాజీ, ఐఏఎస్ గారు తెలిపారు.ఈ స్కిల్ హబ్‌లో జబర్‌శీఎవతీ ఝుతీవ ాతీ. ఞు×వఔబ్అజవ కోర్సుపై ఉచిత శిక్షణ ఈ నెలలో ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. నూతన సాంకేతికత ఆధారంగా నిపుణుల ద్వారా శిక్షణ అందించి, స్థానిక పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.జిల్లాలోని ఆసక్తి గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కోర్సుకు ఇంటర్, ×ు×, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసిన 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు అర్హులు. ఆసక్తి గల వారు పూర్తి వివరాల కోసం 90226 79999 నంబర్‌ను సంప్రదించి తమ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## కలిసికట్టుగా ముందడుగు వేస్తేనే నవ సమాజ నిర్మాణం సాధ్యం

**–నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్**
**– చల్లపల్లిలో జనసేన సభ్యత్వ నమోదు శిబిరాలు ప్రారంభించిన వెంకట్రామ్**
**– వెంకట్రామ్ సమక్షంలో జనసేనలో చేరికలు**
**– అఖిల భారత దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బుల్లా కిషోర్ జనసేన పార్టీలో చేరిక**
**– వక్కలగడ్డ నుంచి జనసేనలో చేరిన ఇరవై మంది ఎస్సీ మహిళలు**
**– చల్లపల్లిలో పార్టీలో చేరిన మహిళలు, యువకులు, పెద్దలు**
**– జనసేన కండువాలతో స్వాగతం పలికిన మండలి వెంకట్రామ్**





**చల్లపల్లి: మార్చి 1 లక్ష్యం న్యూస్**
కలిసికట్టుగా ముందడుగు వేస్తేనే నవ సమాజ నిర్మాణం సాధ్యమని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. ఆదివారం చల్లపల్లి బస్టాండ్ సెంటరులో ఆర్య వైశ్య యువనేత, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఉరిమి మణికాంత్, ఏటీఎం సెంటరులో జనసేన పార్టీ మండల నాయకులు అనుమకొండ పూర్ణచంద్రశేఖర్ (ప్రెస్ పూర్ణ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉద్యమి సభ్యత్వ నమోదు శిబిరాలను వెంకట్రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ పట్ల అన్ని సామాజిక వర్గాల ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని తెలిపారు. పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నియోజకవర్గంలో చేపట్టిన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రతి గ్రామంలో విశేష స్పందన లభిస్తోందన్నారు. మంచి ఆలోచనలతో ముందుకు వచ్చే యువత పార్టీలో ఉద్యమి సభ్యత్వం తీసుకుని నిస్వార్థ సేవాతత్పరులు పవన్ కళ్యాణ్ బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటరులో మణికాంత్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ సభ్యత్వం రెన్యూవల్స్ చేయించుకున్నారు. ఏటీఎం సెంటరులో ప్రెస్ పూర్ణ ఏర్పాటు చేసిన శిబిరంలో వక్కలగడ్డ నుంచి జనసేన పార్టీ నాయకుడు మట్టా చిన్నా ఆధ్వర్యంలో ఇరవై మంది ఎస్సీ మహిళలు జనసేన పార్టీలో చేరారు. వారికి మండలి వెంకట్రామ్ పార్టీ కండువాలతో స్వాగతం పలికారు. ప్రెస్ పూర్ణ ఆధ్వర్యంలో అఖిల భారత దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బుల్లా కిషోర్, బత్తిన నాంచారయ్య అడపా బాబూరావు, తూములూరి సాయి కిరణ్, తూములూరి ప్రీతం, కే.పద్మజ లక్ష్మి తదితరులు వెంకట్రామ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వారందరూ పార్టీ ఉద్యమి సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, మండల పార్టీ అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట మురళీకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ బొందలపాటి వీరబాబు, పూషడం సర్పంచ్ అంకం మారుతీరావు, ఏఎంసీ డైరెక్టర్ సూదాని నందగోపాల్, పార్టీ నాయకులు పసుపులేటి రవికుమార్, సోమిశెట్టి రాఘవ, గోళ్ళ ప్రసాద్, మిరియాల జితేంద్ర, కోనేరు శ్రీనివాసరావు, అడపా లీలాప్రసాద్, అడపా రమేష్, కూరేటి రాఘవ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



పెడన మార్చి 1 లక్ష్యం న్యూస్
నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ఎంతగానో దోహదపడుతుందని పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు పేర్కొన్నారు.పెడన టౌన్ నందు ముగ్గురు లబ్ధిదారులకు రూ. 2 లక్షల 16 వేల 186 రూపాయల విలువైన చెక్కులను ఆయన స్వయంగా వారి ఇంటి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని జవీ=ఖీ చెక్కులను అందజేసిన పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గారు మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.ఈ విడతలో పెడన నియోజకవర్గం ( జవీ=ఖీ, ూూజ ) 46 మందికి 43,95,309 లక్షలు అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరిగిందని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని, ఆపద



కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## మాదిగ అమరవీరుల

# సంస్మరణ సభ



**మచిలీపట్నం మార్చి 1 లక్ష్యం న్యూస్**
Mrps పోరాటం లో తమ ప్రాణాలు త్యాగం చేసిన మాదిగ అమర వీరుల సంస్మరణ సంతాప కార్యక్రం స్థానిక మలకా పట్నం..జగజ్జీవన్ విగ్రహం దగ్గర చేయటం జరిగినది ఈ కార్యక్రమంలో వీమీ జిల్లా అధ్యక్షరాలు శ్రీమతి డాకూరి శిరీష ఎవట.. నాయకులు డెల్లి మరియకుమార్ మట్టా జయప్రకాష్ తదితరులు పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించినారు మరియకుమార్ మాట్లాడుతూ ఈ త్యాగ మూర్తుల త్యాగం వృధాకాలేదు..గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యం లో మాన్యశ్రీ మందా కృష్ణా గారి సమక్షం లో వర్గీకరణ జరిగింది ఈ త్యాగ శీలులను మాదిగ జాతి మరువదని అన్నారు శిరీష మాట్లాడుతూ త్యాగమూర్తులను కన్న తల్లులకు పాదాభి వందనాలు వారి త్యాగం మాదిగ జాతికి వరం అయింది అన్నారు వారి కడుపు కోత తీర్చలేము గాని వారిని స్మరించుకుశీటాము...అన్నారు ఈ కార్యక్రమంలో కొల్లూరి లలిత రాజు..చిలుమూరి కిషోర్..గంద్రపు శీనయ్య మాస్టర్..ఆనోక్ జూనపూడి గణేష్..ముదునూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలోని

## స్కిల్ హబ్‌లో ఉచిత శిక్షణా తరగతులకు దరఖాస్తుల ఆహ్వానం

**– ఉచిత స్కిల్ ట్రైనింగ్‌కు యువత ముందుకు రావాలి**
**– నైపుణ్యాభివృద్ధి ద్వారానే మెరుగైన ఉపాధి అవకాశాలు**
**–జిల్లా కలెక్టర్ శ్రీ డి.కె. బాలాజీ, ఐఏఎస్**
**మచిలీపట్నం మార్చి 1 లక్ష్యం న్యూస్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ డి.కె. బాలాజీ, ఐఏఎస్ గారు తెలిపారు.ఈ స్కిల్ హబ్‌లో జబర్‌శీఎవతీ ఝుతీవ ాతీ. ఞు×వఔబ్అజవ కోర్సుపై ఉచిత శిక్షణ ఈ నెలలో ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. నూతన సాంకేతికత ఆధారంగా నిపుణుల ద్వారా శిక్షణ అందించి, స్థానిక పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.జిల్లాలోని ఆసక్తి గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కోర్సుకు ఇంటర్, ×ు×, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసిన 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు అర్హులు. ఆసక్తి గల వారు పూర్తి వివరాల కోసం 90226 79999 నంబర్‌ను సంప్రదించి తమ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## సెంట్రల్ రైల్వే లోకో పైలెట్ N. మీరావలిని

## వరించిన గౌరవ డాక్టరేట్







**– అభినందనలు తెలిపిన డా.ఆకుమళ్ళ.నాని తమిళ నాడు యూనివర్స్ పెద్దలు**
**విజయవాడ మార్చ్ 1 లక్ష్యం న్యూస్**
తమిళ నాడు రాష్ట్రంలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రిసెర్చ్ అకాడమీ వారు మీ సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అవార్డునిసెంట్రల్ రైల్వే లోకో పైలెట్ చీ.మీరావలిని,డా.ఆకుమళ్ళ.నాని మరియూ తదితర ప్రముఖులు ముఖ్యఅతిథిలుగా పాల్గొని వారి చేతులు మీద గా అవార్డు అందించారు.తదనంతరం డా.ఆకుమళ్ళ. నాని మాట్లాడుతూ మీరావలి నిర్విరామంగా అనేక సేవలను అందించి ఇటు కుటుంబ బాధ్యత వహిస్తూ వారికి వచ్చిన ఆదాయంతో వారి వంతు పేద ప్రజల పట్ల,తన తోటి సహోదరులు పట్ల, మిత్రులు పట్ల వారి సహకారాలు అందించి ఎనలేని సేవలను అందించినందుకు మీకు గౌరవ డాక్టరేట్ రావడం ఎంతో అనందంగా ఉందని అంతేకాక ఇది దూదేకుల జాతికి దక్కిన అరుదైన గౌరవం భావిస్తున్నామని ఆయన అన్నారు

# విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలి

**-ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**
**- బడేవారిపాలెం, ఉల్లిపాలెం హైస్కూళ్లలో సైన్స్ ల్యాబ్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే**

**కోడూరు: మార్చి 1 లక్ష్యం న్యూస్**











విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కోడూరు మండలం బడేవారిపాలెంకు చెందిన సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్ బడే కిషోర్ బాబు రూ.8లక్షలు వ్యయంతో తమ స్వగ్రామం బడేవారిపాలెం జడ్పీ హైస్కూలుతో పాటు, ఉల్లిపాలెం జడ్పీ హైస్కూల్, లింగారెడ్డిపాలెం హైస్కూళ్లలో సైన్స్ లాబ్స్ ఏర్పాటు చేశారు. బడేవారిపాలెం, ఉల్లిపాలెంల్లో సైన్స్ ల్యాబ్లను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశాఖపట్నంలో చదువుకుని పరిశోధనా రంగానికి కీలకమైన రామన్ ఎఫెక్ట్ కనుగొని ఉన్నత స్థాయి ఖ్యాతి పొందిన సర్ సీవీ రామన్ స్ఫూర్తితో నేటి విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు. దాత బడే కిషోర్ బాబు సమకూర్చిన సైన్స్ ల్యాబ్ సద్వినియోగం చేసుకుని చిన్న వయసులోనే పరిశోధనా రంగంలో రాణించే స్థాయికి ఎదగాలని కోరారు. దివిసీమలోని ఎడ్లంకకు చెందిన మైనేని హరిప్రసాద్ అణు శాస్త్రవేత్తగా ఎదిగి, పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించి, పద్మశ్రీ పురస్కారం అందుకున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థి దశలో పేదరికాన్ని ఎదుర్కొని, వెనుకంజ వేయకుండా చదువుకుని ఉన్నతంగా ఎదిగి ఇప్పుడు తన స్వగ్రామంలోని పాఠశాలకు క్రమం తప్పకుండా సహాయం అందిస్తున్న దాత బడే కిషోర్ బాబును విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేదరికాన్ని విద్యతో జయించి స్వగ్రామానికి సేవ చేస్తున్న దాత కిషోర్ బాబును సత్కరించారు.దాత కిషోర్ బాబు మాట్లాడుతూ తాను, తన సోదరి ప్రాథమిక విద్యాభ్యాసం సమయంలో పేదరికంతో చదువుకు దూరమయ్యే సమయంలో నాడు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సహకారంతో అవనిగడ్డలోని గాంధీ క్షేత్రంలో నిర్వహిస్తున్న పాఠశాలలో కొద్దికాలం చదువుకున్నట్లు తెలిపారు. తన చదువుకు ఆటంకం కలుగకుండా నాడు సహకరించిన బుద్ధప్రసాదుకు ధన్యవాదములు తెలిపారు. తాను సమకూర్చిన సైన్స్ ల్యాబ్ పరికరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఏర్పాటుచేసిన సైన్స్ ల్యాబ్లను, సైన్స్ డే పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శన అంశాలను ఎమ్మెల్యే తిలకించి దాతను, ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. ఆయా పాఠశాలల్లో టెన్త్ విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, పిట్టల్లంక సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్లు మర్రె గంగయ్య, బొలిశెట్టి విఠల్ రావు, పూతబోయిన కరుణకుమార్, మాజీ ఎంపీపీ మాచర్ల భీమయ్య, ఎంపీడీవో సుధా ప్రవీణ్, ఇంచార్జ్ తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి, ఎంఈఓలు టివిఎం రామదాసు, నాంచారయ్య, ఎస్ఐ చాణక్య, మాజీ డీసీ వైస్ చైర్మన్ గుడిసేవ సూర్యనారాయణ, దాత బడే వెంకట్రావ్, మాజీ సర్పంచ్ బడే నాగరాజు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, కోట రాంబాబు, ప్రధానోపాధ్యాయులు కన్నా ఓంకార్, శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణారావు లేని దివిసీమ ఊహించటం కష్టం

**-ఏఎంసీ మాజీ చైర్మన్ మండవ బాలవర్ధిరావు**
**-ఎంవీ కృష్ణారావుకు నాగాయలంక నేతల నివాళి**
**-ఘనంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి**

**అవనిగడ్డ మార్చి 1 లక్ష్యం న్యూస్:**





కృష్ణారావు లేని దివిసీమను ఊహించుకోవటం కష్టం అని ఏఎంసీ మాజీ చైర్మన్ మండవ బాలవర్ధిరావు అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం అవనిగడ్డ వంతెన సెంటర్లో కృష్ణారావు విగ్రహానికి నాగాయలంక కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుక్త వయసులోనే ఎమ్మెల్యేగా ఏకగ్రీవంగా ఎన్నికై, వెంటనే ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా ఎంపికైన కృష్ణారావు తన జీవిత కాలంలో సాంఘిక సంక్షేమ శాఖ, విద్యా శాఖ, సహకార శాఖలకు మంత్రిగా, ఎంపీగా, సమితి అధ్యక్షునిగా ఈ ప్రాంత ప్రగతికి విశేష కృషి చేశారని తెలిపారు. దివిసీమలో వేలాది ఎకరాలు సాగులోకి తెచ్చారని, నదిలో పైప్ లైన్లు వేసి దీవులకు నీరు అందించారని తెలిపారు. ప్రపంచ తెలుగు మహాసభల పితామహునిగా తెలుగు భాష అభివృద్ధికి వారి కృషి మరువలేనిదన్నారు. దివిసీమ సమగ్ర అభివృద్ధి ప్రదాతగా విస్తృత కృషి చేసిన కృష్ణారావు శత జయంతి వేడుకలు ఏడాది పొడవునా ఘనంగా జరగడం ముదావహం అన్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు విగ్రహానికి బాలవర్ధిరావు, సర్పంచ్ కైతేపల్లి అంకాలు, నాగాయలంక పంచాయతీ కూటమి నాయకులు తలశిల వెంకట శ్రీనివాస్, కనగాల శ్రీనివాసరావు, మద్ది సాంబశివరావు, పి.కుటుంబరావు, టైలర్ టీఎన్ఆర్, షేక్ అమీర్ జానీ, టి.తేజ, కర్రి కృష్ణమూర్తి, సజ్జా శ్రీనివాసరావు, బండి జగన్మోహనరావు, సుబ్రహ్మణ్యం, సబ్బినేని సాంబశివరావు, వెంకటేశ్వరరావు, మండవ రాజు, బీజేపీ మండల అధ్యక్షులు గుడివాక శివాజీ, శ్రీరామపాద క్షేత్రం చైర్మన్ ఆలూరి శ్రీనివాసరావు ఘనంగా నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ప్రతినిధులు, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, నీటి సంఘాల అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, చుండూరు నాగేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, శివాలయం చైర్మన్ ఘంటసాల కన్నయ్య, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, కూరాకుల శివప్రసాద్, బచ్చు శ్రీహరి, డేగల రాఘవ, పులిగడ్డ బాలు శ్రీనివాస్, ఆకుల సీతామహాలక్ష్మి, డైరెక్టర్ అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, బాలమ్మ, ప్రజా సంఘాల కన్వీనర్ నారేపాలెం శంకరరావు, వార్డ్ సభ్యులు అడపా వెంకటేశ్వరరావు, నాయకులు మండలి రామ్మోహనరావు, లుక్కా వెంకట పిచ్చియ్య, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, లుక్కా శ్రీనివాసరావు, భోగాది బాలకృష్ణ, బడే సుబ్బారావు, గుగ్గిలం శ్యాంకుమార్, షేక్ మొగల్ మురాద్ బేగ్, బాబావలీ, బషీర్, సోమిరెడ్డి, సిద్ధాబత్తుని హరినాథబాబు, బడే సుబ్బారావు, ముళ్ళపూడి శ్రీనివాసరావు, యాసం శ్రీరాములు, మైలా హరిబాబు, కొండవీటి పాండురంగారావు, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, గుడివాక రాము, వాహేదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయం స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక అభిషేకం ..

**మైలవరం/ మార్చి :1 (లక్ష్యం ప్రతినిధి )**



మైలవరం గ్రామంలో వేంచేసి ఉన్నటువంటి శ్రీ కోదండ రామాలయం స్వామి వారి దేవస్థానంలో ఈరోజు స్వామివారి పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రత్యేక అభిషేకం జరిగినది ఈ కార్యక్రమం సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమము జరిగినది ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు బయన శ్రీనివాసరావు కొప్పు సత్యనారాయణ రావు యూఎస్ఏ కాజా రామ సీత సౌమ్య యుఎస్ఏ అలవల ఉదయ భాస్కర లక్ష్మి శివ నరసింహ కల్లూరు రాంబాబు అండ్ సన్స్ మారేమళ్ళ నాగేశ్వరావు జూలూరు వెంకట మధు గురు ప్రసాద్ అండ్ బ్రదర్స్ జూలూరు సుబ్బారావు అండ్ సన్స్ కల్లూరు వెంకట శివన్నారాయణ పెరుమళ్ళ వెంకటేశ్వరరావు అండ్ సన్స్ పొట్టిముత్యపు ప్రభాకర్ రావు దూపగుంట్ల నారాయణ కల్లూరు గోపి మిరియాల జగన్ మోహన్ రావు సన్నాఫ్ జమలేశ్వరరావు కేతేపల్లి లక్ష్మణ చేబ్రోలు యుగంధర్ ఆలమూరు నేతాజీ సుభాష్ చంద్రబోస్ కస్తూరి జ్ఞాపకార్థం వారి కుమారులు ఆలమూరు సురేష్ కుమార్ చంద్రశేఖర్ రాజా జూలూరు రామ్మోహనరావు అండ్ సన్స్ బొగ్గవరపు నరేంద్ర జ9 జూలూరు కళ్యాణ్ అండ్ రవికుమార్ దూపగుంట్ల శివప్రసాద్ ధారా నాగరాజు మనవడు తవ్వ జ్ఞాన ఈషా బృందావన్ కంభంపాటి వెంకటేశ్వరరావు వారి కుటుంబ సభ్యులు సహకరించినారు వారి కుటుంబానికి స్వామి వారి అమ్మవారి ఆశీస్సులు అష్టైశ్వర్య భోగభాగ్యాలు కలుగజేయాలని కోరుకుంటున్నాముఇట్లు శ్రీ కోదండ రామాలయం స్వామి వారి దేవస్థానం కమిట మైలవరం

# అంగన్వాడీల వేతనాల పెంపుపై సీఎం సానుకూలత ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం,మార్చి1 (లక్ష్యం ప్రతినిధి):** అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్,విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు స్పష్టం చేశారు.గోపాలపట్నంలోని తన కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఆయన,వారి సమస్యలను శ్రద్ధగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.అంగన్వాడీ కార్యకర్తల వేతనాల పెంపుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా ఉన్నారని,రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని త్వరలోనే అనుకూల నిర్ణయం వెలువడే అవకాశముందని తెలిపారు.గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అంగన్వాడీల గౌరవ వేతనాన్ని రెండుసార్లు పెంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.అంగన్వాడీల చిరకాల కోరికైన గ్రాట్యుటీ అమలుకు ప్రభుత్వం గత బడ్జెట్లోనే రూ.20 కోట్లు కేటాయించిందని,పదవీ విరమణ పొందిన వారికి తగిన ఆర్థిక సాయం అందేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రూ.86 కోట్లతో అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు,మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని,విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని కేంద్రాలకు కూడా ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు.కార్యకర్తల పనిభారం తగ్గించడంతో పాటు పారదర్శకత పెంపొందించేందుకు రూ.75 కోట్లతో 5జీ స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.అదేవిధంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీలుగా అప్‌గ్రేడ్ చేసినట్లు వెల్లడించారు.అంగన్వాడీలు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా ప్రభుత్వంపై విశ్వాసం ఉంచాలని గణబాబు సూచించారు.ఈ సమావేశంలో అంగన్వాడీ కార్యకర్తలు,వార్డు అధ్యక్షులు బొడ్డేటి విజయ్,సరగడం అరుణ్,సత్తిరాజు,కంపర ఆనంద్, ఎలమంచిలి ప్రసాద్,మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వీరాస్వామి ప్రథమ వర్ధంతి.





**మొవ్వ, మార్చి 1 లక్ష్యం న్యూస్**

మొవ్వ మండలం కాజ గ్రామంలో సిపిఎం సీనియర్ సభ్యులు కామ్రేడ్ నందం వీరస్వామి గారి ప్రథమ వర్ధంతి ఆదివారం జరిగినది. నందం వీరస్వామి గారి ఆశయాల సాధన కోసం నిరంతరం కృషి చేయటమే ఆయనకి అర్పించే ఘన నివాళి అని సిపిఎం మండల కార్యదర్శి శీలం నారాయణరావు వీరాస్వామి గారి చిత్రపటానికి పూల దండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కాజా శాఖ కార్యదర్శి కొడాలి కరుణాకర్ రావు, పార్టీ సభ్యులు మురహర రెడ్డి, బత్తిన రామచంద్ర రావు,వీరాస్వామి గారి కుమారులు నందం సుబ్రహ్మణ్యేశ్వర రావు, చలపతిరావు మరియు బంధువులు కుటుంబ సభ్యులు వీరస్వామి గారి చిత్రపటానికి పూలతో ఘన నివాళి అర్పించారు.

## నేడు నేతి వెంకన్న స్వామి

# హుండీ ఆదాయం 10,30,709



రాజుపాలెం. రాజుపాలెం ప్రతినిధి

శ్రీ మత్స్యావతార నేతి వెంకన్న స్వామి దేవస్థానం దేవరంపాడు గ్రామం రాజుపాలెం మండలం పల్నాడు జిల్లా తేది 28/02/2026 న పాల్గోనమాసం 2వ శనివారం సందర్భంగా హుండీ తెరువుగా వచ్చిన అధ్యాయం 6.08,489 టిక్కెట్లు ద్వార వచ్చిన అధాయం 4,22,220. వెరసి 10,30,709 అధాయం వచింధని పత్రిక మిత్రులకి తెలియజేయతమైనదిహుండీ తెరచుటకు సూపర్ వైజర్ గా ముక్య పండుగ అధికారి కోటప్పకొండ సహాయ కమిషనరు. శ్రీ డి చంద్ర శేఖర్ గారు మరియు ఉత్సవ కమిటీ చైర్మన్ తెలగనేని వెంకటేశ్వర్లు గారు మరియు కమిటీ సభ్యులు శ్రీనివాసా చారి గారు మరియు రామయ్య గారు ఉషారాణి గారు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ ప్రారంభం లో పాల్గొన్న.

### తెలుగు యువత అధ్యక్షులు లంకా నితీష్ బూడి పూడి వెంకట్రావు



**మైలవరం,మార్చి :1( లక్ష్యం ప్రతినిధి)**

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం, మైలవరంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త తాటికొండ బాబి నూతన గృహప్రవేశానికి మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ ) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మైలవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ జుఋఎం ప్రెసిడెంట్ పురమ సతీష్ మద్దినేని శీను బుడిపూటి వెంకటరావుతదితరులు పాల్గొన్నారు...

## శ్రీ వేణుగోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు

**గంపలగూడెం,మార్చ్: 1(లక్ష్యం ప్రతినిధి )**



ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామములో వేంచేసి వున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు ది.28/02/2026 నుండి 05/03/2026 వరకు జరుగు శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవముల సందర్భంగా ఈ రోజు ది.01-03-2026న ఉదయం శ్రీ స్వామి వారికి సుప్రభాత సేవ, ప్రతః కాలార్చ నలు, నవ కుంబారోపన, నిత్య హోమము బలిహరణ, మంత్ర పుష్పము తీర్థ ప్రసాదం వినియోగం. ఈ కార్యక్రమములో దేవాలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహనాధికారి శ్రీమతి ఎన్.సంధ్య,దేవాలయ చైర్మన్ శ్రీమతి కె. శశిరేఖ,దేవాలయ ధర్మ కర్తల మండలి సభ్యులు శ్రీ కొండపల్లి. కొండలరావు, శ్రీ గరిడేపల్లి. వెంకట రమణ, శ్రీ మోదుగు. సుహసిని మరియు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు శ్రీ స్వామి వారి సేవలో మతి ఎన్. సంధ్య, సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వాహనాధికారి.

# తలశిల చంద్రశేఖర రావు గారి సంస్మరణ కార్యక్రమం..



**రెడ్డిగూడెం,మార్చి:1( లక్ష్యం ప్రతినిధి)**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్సీ తలశిల రఘురాం గారి తండ్రి గార్వైన తలశిల చంద్రశేఖర రావు గారి సంస్మరణ కార్యక్రమం లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వైస్సార్సీపీ సీనియర్ నాయకులు రెడ్డిగూడెం మండల జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డిమరియు మాజీ మండల పార్టీ అధ్యక్షులు బలాగని తిరుపతి రావు ,ఉయ్యూరు భారత్ కుమార్ రెడ్డి తోటకూర రవిబాబు ,బత్తుల వెంకటేశ్వర రెడ్డి (పెదబాబు ), బత్తుల శ్రీనివాస్ రెడ్డి పాలంకి సురేష్ రెడ్డి ,ఒగ్గు జమాలారెడ్డి ,అలవాల రవీందర్ రెడ్డి బత్తుల నాగిరెడ్డి సతీష్ పాల్గొని నివాళులు అర్పించినారు..

# మరణానంతరం ఐదుగురికి ప్రాణభిక్ష పెట్టిన

# చిరంజీవి చైతన్య - ప్రత్తిపాటి.

- కుమారుడి అవయవాలు దానం చేయాలన్న చైతన్య తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను.
- తమకొడుకును కోల్పోయిన బాధకంటే ఇతరుల ప్రాణాలు కాపాడమన్న ఆత్మసంతృప్తి చైతన్య తల్లిదండ్రుల్లో కనిపించింది.
- మానవత్వానికి ప్రతిరూపాలుగా నిలిచిన చైతన్య కుటుంబ సభ్యుల దయాహృదయానికి ప్రత్యేక కృతజ్ఞతలు.



**చిలకలూరిపేట, మార్చి - 01 (లక్ష్యం న్యూస్)**

మరణానంతరం ఐదుగురి ప్రాణాలు కాపాడుతున్న నల్లపనేని చైతన్య (26) చిరస్థాయిగా గుర్తుండిపోతాడని, అతని అవయవాలు మరో ఐదుగురికి ప్రాణభిక్ష పెట్టడం నిజంగా ఆ చిరంజీవికి దేవుడిచ్చిన గొప్ప వరమనే చెప్పాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేట పట్టణం 7వ వార్డుకు చెందిన నల్లపనేని వెంకటశివ, ఆదిలక్ష్మిల కుమారుడు నల్లపనేని చైతన్య గతనెల 27 న రోడ్డుప్రమాదానికి గురై బ్రెయిన్ డెడ్ అయ్యి, గుంటూరులోని ఆస్టర్ రమేశ్ ఆసుపత్రిలో



చికిత్సపొందుతూ ఆదివారం మరణించాడు. మరణవార్త తెలిసిన వెంటనే మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి హుటాహుటిన గుంటూరు వెళ్లి, చైతన్య మృతదేహాన్ని పరిశీలించి, నివాళులు అర్పించారు. అనంతరం తల్లిదండ్రులు, కుటుంబసభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా తమ కుమారుడి అవయవాలు దానం చేయాలన్న తల్లిదండ్రులు, తాతయ్య, ఇతర కుటుంబసభ్యుల నిర్ణయాన్ని ప్రత్తిపాటి మనస్ఫూర్తిగా స్వాగతించి, వారిని అభినందించారు.

**మరణానంతరం ఐదుగురి జీవితాల్లో వెలుగులు నింపిన అమరుడు చైతన్య**

చనిపోయిన తర్వాత కూడా మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపి, వారి ప్రాణాలు కాపడే అరుదైన అవకాశాన్ని ఆ భగవంతుడు కోట్లలో ఒక్కరికే అందిస్తాడని, అలాంటి సదవకాశం పొందిన ఐదుగురికి ప్రాణభిక్ష పెట్టిన చైతన్య నిజంగా అమరుడేనని ప్రత్తిపాటి పేర్కొన్నారు. తమ కుమారుడిని కోల్పోయామన్న పుట్టెడు దుఖాన్ని అధిగమించి, ఇతరులకు ప్రాణదానం చేయాలన్న చైతన్య తల్లిదండ్రులు,





ఇతర కుటుంబసభ్యులు త్యాగనిరతి, దయాహృదయాన్ని ఎంత పొగిడినా తక్కువే అవుతుందన్నారు. ఇతరుల ప్రాణాలు కాపాడామన్న ఆత్మసంతృప్తి చైతన్య తల్లిదండ్రుల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మానవత్వానికి ప్రతిరూపాలుగా నిలిచిన చైతన్య కుటుంబసభ్యులందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు.

## పురుషోత్తపురంలో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘన ప్రారంభం





**పెందుర్తి, మార్చి 1: (లక్ష్యం ప్రతినిధి)** పురుషోత్తపురం బస్ స్టాప్ వద్ద జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల ప్రేరణతో చేపట్టిన ఈ కార్యక్రమం, పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ఉమ్మడి విశాఖపట్నం గ్రామీణ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు నిర్వహించబడింది.పెందుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉరిటి లక్కీ గోవింద్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి, స్థానిక ప్రజలను సభ్యత్వం పొందాలని ఆహ్వానించారు. జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సభ్యత నమోదు స్టాల్ ప్రారంభం

**పిడుగురాళ్ల .మార్చి 1. (లక్ష్యం న్యూస్)**

జనసేన పార్టీ ఐదో విడత క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా... పిడుగురాళ్ల మండల పార్టీ అధ్యక్షుడు కామిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో... జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర గారు, గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కడకు అంకారావు గారు, నియోజవర్గ ఐటీ కోఆర్డినేటర్ మునగా వెంకట్ గారి సూచనల మేరకు పట్టణంలోని స్థానిక రంగా సెంటర్ (ఆంధ్రాబ్యాంక్ సెంటర్)నందు సభ్యత నమోదు స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్ మాట్లాడుతూ.. పల్నాడు జిల్లాలోని గురజాల నియోజకవర్గం లో అత్యధిక సభ్యత్వాలు చేసే విధంగా కార్యకర్తలు అందరు కృషి చేయాలని, పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల కాసిం సైదా, కామిశెట్టి చిన్న వెంకటేశ్వర్లు, చింతా వెంకటశివరావు, అబిశెట్టి సాంబయ్య, పెదకోలిమి కిరణ్ కుమార్, గుంటూరు శీను, మరియు జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ సభ్యులు దూదేకుల సలీం, మండల ఉపాధ్యక్షులు బయ్యవరపు రమేష్, బేతంచర్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గుర్రం కోటేశ్వరావు, ఖమ్మంపాటి ముక్కంటి, దీకొండ కిరణ్ కుమార్, కొమిరిశెట్టి సతీష్,మరియదాసు, నకరికంటి నరసింహారావు, జానపాడు ప్రధాన కార్యదర్శి అంబటి సాయి,సింగంశెట్టి పూర్ణచంద్రరావు, గోపిశెట్టి గోపి, మొదలగు వారు పాల్గొన్నారు


## జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్ ) ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నవితరణ




చిలకలూరిపేట మార్చి-01(లక్ష్యం న్యూస్) పట్టణంలో ఎన్నార్టీ మార్గంలో ఉన్న సాయి ప్రశాంతి వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు ఆదివారం ఉదయం అన్న వితరణ జరిగింది. సంస్థ సభ్యులు కొప్పుల బాబురావు కుమార్తె దీక్షిత కీర్తి పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ దాసరి చిట్టిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.వృద్ధులను అందుకోవడం సామాజిక బాధ్యత అన్నారు. మన ఇళ్లలో జరుపుకొనే వివిధ శుభకార్యాలను వృద్ధుల మధ్య జరుపుకోవడం ఉత్తమం అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల విక్రమ్, డా. దార్ల బుజ్జిబాబు, కొప్పుల బాబురావు, వారి కుటుంబ సభ్యులు, ఆశ్రమ నిర్వహుకారు అమీనా తదితరులు ఉన్నారు.

# యంత్రాంగం క్షేత్రస్థాయి పరిశీలన తోనే సమస్యల పరిష్కారం.















**- మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి**
**- మున్సిపాలిటీ పరిధిలోని చిన్నచిన్న సమస్యల్ని సిబ్బంది వెంటనే పరిష్కరించాలి**
**- అభివృద్ధి పనులకు భూములిచ్చిన రైతులకు తప్పకుండా న్యాయం జరుగుతుంది.**
**- ఎన్టీఆర్ వైద్యసేవ చికిత్సలపై అదనపు వసూళ్ల అంశాన్ని వైద్యశాఖాధికారుల దృష్టికి తీసుకెళతాను**
**- నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ఫిర్యాదుపై స్పందించిన ప్రత్తిపాటి**
**- ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించిన మాజీమంత్రి**

చిలకలూరిపేట,మార్చి 01 (లక్ష్యం న్యూస్)

మౌలిక వసతుల కల్పనపై పట్టణప్రజల నుంచి ఫిర్యాదుల పరిష్కారానికే పరిమతం కాకుండా, క్షేత్రస్థాయి పరిశీలనతో అన్నిరకాల సమస్యలను పరిష్కరించవ్చని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.ఆదివారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు అందించిన పలు వినతులు పరిశీలించిన ఆయన, తాగునీరు, రోడ్ల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ, వీధిలైట్ల వంటి చిన్నచిన్న సమస్యలు తన దృష్టికి రాకముందే వాటి పరిష్కరారంపై దృష్టి పెట్టాలని యంత్రాంగానికి సూచించారు.

**మున్సిపాలిటీకి మంచి గుర్తింపు వస్తే, అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరవుతాయి**

నిధులకొరతకు సంబంధించిన, ఇతర ప్రధాన సమస్యలు తనదాకా వచ్చాయంటే అర్థం ఉందని, ప్రజలు తనదాకా తీసుకొచ్చే చిన్నచిన్న సమస్యల్ని కూడా మున్సిపల్ సిబ్బంది పట్టించుకోకపోతే ఎలాగని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. పారిశుధ్య నిర్వహణలో ఎక్కడా చిన్నలోపం కూడా ఉండకూదని, అలాచేస్తేనే చిలకలూరిపేట మున్సిపాలిటీకి మంచిపేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. అప్పుడే ప్రభుత్వం నుంచి తగిన గుర్తింపు లభించి, సకాలంలో అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరవుతాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద చికిత్స పొందుతున్న పేషంట్ల నుంచి కొన్ని కార్పొరేట్ ఆసుపత్రులు వివిధ సాకులతో అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నాయని నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ఎమ్మెల్యే ప్రత్తిపాటికి ఫిర్యాదుచేశారు. పేదలకు ఉచితంగా అందించాల్సిన వైద్యసేవల్లోని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు. సుబ్రహ్మణ్యం విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్తిపాటి సమస్యను వైద్యారోగ్య శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఏ ఆసుపత్రులు రోగుల వద్ద అదనంగా డబ్బులు తీసుకుంటున్నాయనే సమాచారాన్నితగిన ఆధారాలతో సహా అందించాలని ప్రత్తిపాటి.. సుబ్రహ్మణ్యానికి సూచించారు.

**అభివృద్ధి పనులకు సహకరించిన రైతులకు తప్పకుండా న్యాయం జరుగుతుంది.**

ఎన్ హెచ్ 167ఏ విస్తరణకోసం భూములు, ఇళ్లు, స్థలాలిచ్చిన రైతుల్లో కొందరికి పరిహారం అందిందని, మిగిలినవారికి కూడా త్వరలోనే అందుతుందని ప్రత్తిపాటి తెలిపారు. తమకు పరిహారం అందడంపై సంతోషం వ్యక్తం చేస్తూ, స్థానిక బొప్పూడి గ్రామ రైతులు ఆదివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటికి కృతజ్ఞతలు తెలిపి, ఆయన్ని సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధికి మేలుచేసే ప్రాజెక్టులు, రహదారులు, పరిశ్రమలు, ఇతరత్రా నిర్మాణాలకు భూములిచ్చే రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పకుండా న్యాయం చేస్తాయన్నారు. గత పాలకుల ఆర్థిక విధ్వంసం వల్ల ప్రజలకు అందాల్సిన సాయం విషయంలో కొంత జాప్యం జరుగుతోందనే వాస్తవాన్ని అందరూ గ్రహించాలన్నారు.









## ఈ నెల 2వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం..

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం: మార్చి 1 లక్ష్యం న్యూస్**

ఈ నెల 2వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం - ప్రజా



సమస్యల పరిష్కార వేదిక- కార్యక్రమం జరుగుతుందని జిల్లా

కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు ఎవవఎశీయఖఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యధా విధంగా జరుగుతాయికావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

# అంగన్వాడీ సమస్యలు చర్చలతో పరిష్కారం



**చీరాల మార్చి 1 లక్ష్యం న్యూస్:**

అంగన్వాడిల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని, కనుక అంగన్వాడీలు సమ్మెబాట విరమించి చర్చల పట్ల సానుకూలత వ్యక్తం చేయాలని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పేర్కొన్నారు. అంగన్వాడీల పట్ల కూటమి ప్రభుత్వం అత్యంత సానుకూల దృక్పథంతో ఉందన్నారు.సోమవారం విజయవాడలో అంగన్వాడీలు చేపట్టబోయే ధర్నా నేపథ్యంలో ఎమ్మెల్యే స్పందిస్తూ, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీలకు గతంలో ప్రభుత్వం చేసిన మేళ్లను గూర్చి ఉటంకించారు.గతంలో అంగన్వాడీల వేతనాలను రెండు సార్లు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే. ఇప్పుడు కూడా ప్రతి నెల 1వ తేదీన వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, గతంలో ఉన్న వేతనాల ఆలస్యానికి ప్రభుత్వం శాశ్వతంగా చెక్ పెట్టిందన్నారు. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు. దీంతో మినీ అంగన్వాడీ కార్యకర్తలు టీచర్లుగా పదోన్నతి పొంది పూర్తి స్థాయి వేతనాలు పొందుతారనీ, అదనంగా 5,000 మంది సహాయకులను నియమించబోతున్నామనీ, 58,204 మంది అంగన్వాడీలకు రూ.75 కోట్ల వ్యయంతో 5+ స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశామన్నారు. అలాగే కేంద్రాలలో టీవీలు, ఆర్.వో ప్లాంట్లు, ఇండక్షన్ స్టవ్‌లు, నాణ్యమైన వంట పాత్రలు వంటి ఆధునిక వసతులు కల్పిస్తున్నామనీ, దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న గ్రాట్యుటీ 2025 బడ్జెట్‌లో రూ.20 కోట్లు కేటాయించామని గుర్తు చేశారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన 11 డిమాండ్లలో ఇప్పటికే 9 డిమాండ్లను కూటమి ప్రభుత్వం పరిష్కరించిందనీ, వేసవిలో 15 రోజులు సెలవులు, ఆటవస్తువులు, బోధనా చార్టుల వంటి సౌకర్యాలను ప్రభుత్వమే కల్పిస్తోందని వివరించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి ఆర్థికంగా దివాలా తీయించినప్పటికీ, ఆ ఇబ్బందులను అధిగమిస్తూ ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ప్రాధాన్యతనిస్తోందనీ,అంగన్వాడీ కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందవద్దనీ ప్రభుత్వం మీ సమస్యల పట్ల అత్యంత సానుకూలంగా ఉందని తెలిపారు. సమస్యలను సామరస్యంగా చర్చల ద్వారా పరిష్కరించుకుందామని చీరాల శాసనసభ్యులు విజ్ఞప్తి చేశారు.

## శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి జాతర మహోత్సవానికి ఏర్పాట్లు సిద్ధం

### - కార్యాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామ్మోహన్ రావు

**కోడూరు మార్చి 1 లక్ష్యం న్యూస్**

కోరిన కోర్కెలు తీర్చే అమ్మ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి జాతర మహోత్సవానికి పురస్కరించుకొని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కోడూరు మండలం విశ్వనాథపల్లి అద్దంకి నాంచారమ్మ అమ్మవారి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామ్మోహన్రావు తెలిపారు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు చెప్పారు ఆలయ లో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా త్రాగునీరు అందించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానుండడంతో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు భక్తులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చినప్పుడు వారు తగుజాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు ఆదివారం అద్దంకి నాంచారమ్మ అమ్మవారి దేవాలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి క్యూ లైన్ లో నిలిచి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడును తీర్చుకున్నారు



## పదో తరగతి చదువుతున్న గిరిజన బాలుర, బాలికల సైన్స్ మెటీరియల్ అందజేసిన

## పల్నాడు జిల్లా గిరిజన శాఖ అధికారి డి టి డబ్ల్యూ బి. గోవిందు నాయక్







చిలకలూరిపేట, మర్చి - 01(లక్ష్యం న్యూస్ )

పదవ తరగతి చదువుతున్న గిరిజన బాలుర, బాలికల కోసం ముఖ్యంగా సైన్స్ కు సంబంధించిన ఎన్.ఎస్,పి.యస్ స్టడీ మెటీరియల్ ను అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘ నిర్వహణలో రాష్ట్రంలో నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయుల చేత తయారు చేయించడం జరిగిందని గిరిజన సంఘాల నాయకులు ఆదివారం తెలిపారు. పల్నాడు జిల్లా గిరిజన శాఖ అధికారి డి టి డబ్ల్యూ బి. గోవిందు నాయక్ చేతుల మీదగా నరసరావుపేట పరిధిలో ఉన్నటువంటి తురకపాలెం నందు ఉన్న గిరిజన బాలుర, బాలికల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించారు. అదేవిధంగా గిరిజన వసతి గృహాల్లో చదువుతూన్న విద్యార్థులకు సైతం సైన్స్ మెటీరియల్ నాయకులు అందజేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణత కావాలని ఆకాంక్షించారు.చిలకలూరిపేట పట్టణములోని పురుషోత్తమ పట్నం శివారులోని గల గిరిజన గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సైన్స్ స్టడీ మెటీరియల్ ను నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్. శేషారావు, బి.సౌభాగ్యస్వర్ణాల, ఉప ప్రధానోపాధ్యాయులు మేఘనాథ్, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటా నాయక్, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్,యువజన సమాఖ్య నాయకులు బి.రాంబాబు నాయక్, బి.కోటి, తోపాటు ఉపాధ్యాయులు హరుణ కుమార్,జి.జయలక్ష్మి వి.దుర్గా పాల్గొన్నారు.

## ఐజేయూ (IJU) మహాసభశ్రీబ విజయవంతం చేయండి.

### - (APUWJ) రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు

### – విజయవాడలో సన్నాహక సమావేశం




**చిలకలూరిపేట మార్చి - 01 లక్ష్యం న్యూస్**

విజయవాడలో ఈ నెల 26, 27, 28 తేదీలలో జరగనున్న ఐజేయూ (×జీఖ) మహాసభలను పురస్కరించుకుని, విజయవాడలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఏపీయూడబ్ల్యూజే (ఞూఖఔజీ) రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు, ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ మహాసభల నిర్వహణ, విజయవంతం చేయాల్సిన తీరుపై రాష్ట్ర నాయకులు ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు.ఈ ముఖ్య సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి,పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్.

## అమెరికా ఇజ్రాయిల్ సంయుక్త దాడిలో మృతి చెందిన ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేని మద్దతుగా మచిలీపట్నంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టిన ముస్లిం సంఘాలు



**మచిలీపట్నం మార్చి 1 లక్ష్యం న్యూస్**

అన్యాయుధాల ఉత్పత్తిని నిలువరించే పేరుతో అగ్రరాజ్యం అమెరికా ప్రపంచంలో దాస్టికానికి పాల్పడుతుంది... ముస్లిం సంఘాలు ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న మరణ హోమానికి సమాధానం చెప్పుకోవాల్సిన రోజు వస్తుంది... ముస్లిం సంఘాలు అప్రజాస్వామ్యంగా ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేని.. అతని కుటుంబ సభ్యులను హతమార్చడం దారుణం.... ముస్లిం సంఘాలు శాంతిని కాంక్షిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింల అభ్యున్నతికి ఇస్లాం మత ఔన్నత్యానికి ఖమేని విశేష సేవలందించారు... ముస్లిం సంఘాలు అమెరికా ఇజ్రాయిల్ దాడిలో మృతి చెందిన ఇరాన్ సుప్రీమ్ లీడర్ కమెని ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మచిలీపట్నం పురవీధుల్లో పెద్ద ఎత్తున ముస్లింలు నిరసన ర్యాలీ తెలిపారు రహదారి వెంబడి అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ఇజ్రాయిల్ అధ్యక్షుడు నేతన్యహు ఫోటోలను అంటించి తొక్కుతూ నిరసన తెలి పిన... ముస్లిం సంఘాలు

## శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి జాతర మహోత్సవానికి ఏర్పాట్లు సిద్ధం

### - కార్యాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామ్మోహన్ రావు

**కోడూరు మార్చి 1 లక్ష్యం న్యూస్**

కోరిన కోర్కెలు తీర్చే అమ్మ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి జాతర మహోత్సవానికి పురస్కరించుకొని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కోడూరు మండలం విశ్వనాథపల్లి అద్దంకి నాంచారమ్మ అమ్మవారి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామ్మోహన్రావు తెలిపారు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు చెప్పారు ఆలయ లో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా త్రాగునీరు అందించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానుండడంతో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు భక్తులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చినప్పుడు వారు తగుజాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు ఆదివారం అద్దంకి నాంచారమ్మ అమ్మవారి దేవాలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి క్యూ లైన్ లో నిలిచి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడును తీర్చుకున్నారు

## మలేరియా ఫీల్డ్ వర్కర్ కోట దానంకు ఘన వీడ్కోలు

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :



కోట దానం దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

పల్నాడు జిల్లా మాచర్ల మలేరియా సబ్ యూనిట్‌లో ఫీల్డ్ వర్కర్‌గా సేవలందించిన కోట దానం ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహోద్యోగులు, వైద్య సిబ్బంది ఆయన సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.పీ. చారి మాట్లాడుతూ కోట దానం తన విధి పట్ల నిబద్ధతతో పనిచేసి ప్రజారోగ్య సేవల్లో విశేష కృషి చేశారని ప్రశంసించారు. ఉద్యోగ జీవితం ముగిసిన అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి ఉద్యోగి జీవితంలో రిటైర్మెంట్ సహజమని, అయితే సేవా కాలంలో ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకోవడం గొప్ప విషయమని పేర్కొన్నారు. అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ భూపతి రావు మాట్లాడుతూ తాను ఇటీవలే ఇక్కడకు వచ్చినప్పటికీ కోట దానం పనితనం గురించి ఎంతో విన్నానని తెలిపారు. పల్నాడు జిల్లాలో ఫాగింగ్ కార్యక్రమాల్లో చురుకైన సేవలందించి ఫాగింగ్ పులి గా మంచి పేరు సంపాదించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ లక్ష్మయ్య, సూపర్వైజర్లు నాగేశ్వరరావు, భాష, హెల్త్ అసిస్టెంట్లు డి. మురళీధర్, వ్యాగ్యానాయక్, బాలయ్య, శివ, శ్రీను, టిబి సుధాకర్ తదితరులు పాల్గొని కోట దానం సేవలను అభినందించారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం తెలుగు దినపత్రిక
సోమవారం 2-3-2026

# మాచర్లలో వైన్ షాపుల వల్ల కలిగే ఇబ్బందులపై విద్యార్థిని ధైర్య ప్రశ్న

**- మహిళా భద్రతపై పోలీసులను ప్రశ్నించిన బాలిక**



పోలీసులకు సమస్యలు వివరిస్తున్న విద్యార్థిని స్వాతిక

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :
పట్టణంలో ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన వైన్స్‌షాపులు కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను పోలీసుల సమక్షంలో ఏకరవుపెట్టింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాచర్ల బాలికోన్నత పాఠశాలలో మహిళలు, విద్యార్థినుల కోసం ఆదివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, చట్ట పరిరక్షణ అంశాలపై గురజాల ఇంచార్జ్ డిఎస్పి వెంకటరమణ వివరించారు. మహిళలు నేడు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, కష్టపడి చదివి జీవితంలో ఉన్నతమైన స్థానంలో ఉండి, తమ కుటుంబం పట్ల, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మాచర్ల పట్టణ ప్రధాన సెంటర్లు, రహదారులపై ఏర్పాటు చేసిన వైన్ షాపుల కారణంగా మందుబాబులు సృష్టిస్తున్న ఇబ్బందులపై పదవ తరగతి విద్యార్థిని సాత్విక స్టేజ్‌పై పోలీసులను ప్రశ్నించింది. ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతున్నారని, పట్టణంలో పోలీసు పెట్రోలింగ్‌ను మరింత కట్టుదిట్టం చేయాలని, ముఖ్యంగా పాఠశాలల పరిసర ప్రాంతాల్లో భద్రతా చర్యలు పెంచాలని విద్యార్థిని సాత్విక కోరింది. దీనిపై స్పందించిన పోలీసులు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మహిళల భద్రత విషయంలో ఇప్పటికే తగిన చర్యలు తీసుకుంటున్నామని, మరింత పర్యవేక్షణను పెంచి మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మహిళలు, విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను ధైర్యంగా ప్రస్తావించిన ఆమెకు సభలో పాల్గొన్న వారు విజిల్స్, చప్పట్లతో మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ టి. వెంకటరమణ, రూరల్ సీఐ నఫీజ్ భాష, ఎసఐలు సంధ్యారాణి,వెంకట్రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# కొణిజేటి రోశయ్య జీవితం ఆదర్శప్రాయం

## చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో రోశయ్య విగ్రహావిష్కరణ



**చల్లపల్లి : మార్చి 1 లక్ష్యం న్యూస్**
ఆర్థికమంత్రిగా, ముఖ్యమంత్రిగా, గవర్నరుగా పనిచేసిన కొణిజేటి రోశయ్య జీవితం ఆదర్శప్రాయమని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ అన్నారు. చల్లపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీపురం సెంటరులో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహావిష్కరణ ఆదివారం జరిగింది. రోశయ్య విగ్రహాన్ని రామసత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రిగా, ముఖ్యమంత్రిగా రోశయ్య చేసిన సేవలను కొనియాడారు. వివాద రహితునిగా రోశయ్య రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును పొందారనీ, ఆర్యవైశ్యులకు రోశయ్య స్ఫూర్తి అని తెలిపారు. చల్లపల్లి మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు బొగ్గవరపు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లాసంఘ అధ్యక్షులు సన్నిధి నాగసాయి శ్రీనివాసు, బందరు మున్సిపల్ మాజీ చైర్మన్ మోటుమర్రి వెంకట బాబాప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబు, చల్లపల్లి అధ్యక్షులు అన్నవరపు పాండురంగారావు, జిల్లా సంఘ నేతలు ఘంటసాల రాజమోహనరావు, కొల్లిపర సురేంద్రబాబు, మానేపల్లి రఘురాం, జూపూడి సాయి, మాజీ ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, విగ్రహ దాతలు బొగ్గవరపు మదుసూధనరావు వారి సోదరులు, స్థానిక నేతలు వరదా హరిగోపాల్, తమ్మన సతీష్, మానేపల్లి సత్యసాయిలతోపాటు పలువురు ఆర్యవైశ్య ప్రముకులు, చల్లపల్లి మండలంలోని ఆర్యవైశ్య సంఘీయులు పెద్దఎత్తున పాల్గొన్నారు. తొలుత రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నివాళులు అర్పించగా, వాసవీమాత పతాకాన్ని ఆవిష్కరించారు. పాత కేసీపీ నుంచీ ప్రధాన సెంటరు వరకు తీన్మార్ వాయిద్యాలతో ర్యాలీగా తరలివచ్చారు.

# ఏపీలో అంగన్వాడీ ఉద్యోగులకు గుడ్ న్యూస్..



ఏపీ రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి కేంద్రాలుగా అప్‌గ్రేడ్ హోం మంత్రి అనిత వెల్లడి
- మినీ కార్యకర్తలకు టీచర్లుగా ప్రమోషన్
-పూర్తి స్థాయి వేతనాలు
- 5,000 కొత్త అంగన్వాడీ సహాయకుల నియామకం
- వేతనాల పెంపు డిమాండ్‌పై సానుకూల స్పందన

# ఘనంగా టిడిపి పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ జన్మదిన వేడుకలు.

**- తెలుగుదేశం పార్టీ శ్రేణులు.**
**- ప్రత్తిపాటి సమక్షంలో కేక్ కట్ చేసి ఆశీస్సులు అందుకున్న సమద్ ఖాన్**





**చిలకలూరిపేట, మార్చి- 01 (లక్ష్యం న్యూస్)**
పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ 45 వ జన్మ దినాన్ని పురస్కరించుకొని, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నివాసం వద్ద పట్టణ పార్టీ విభాగం, 19 వ వార్డు తెలుగుదేశం, తెలుగు మహిళా విభాగం, మైనారిటీ సెల్ విభాగం ఏర్పాటు చేసిన కేకు లను ప్రత్తిపాటి సమక్షంలో సమద్ ఖాన్ కట్ చేయడం జరిగింది. అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు పట్టణ అధ్యక్షులు సమద్ ఖాన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించారు. అనంతరం మార్కెట్ యార్డు చైర్మన్ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ రఫానీ, మూడు మండల పార్టీ అధ్యక్షులు శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో 19 వ వార్డు టిడిపి నాయకులు,వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీ సిబ్బందికి న్యాయం చేసింది చంద్రబాబు, టీడీపీనే.

**- మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు**
**-గ్రామీణ సమాజ నిర్మాణంలో అంగన్ వాడీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివి.**
**-రెండుసార్లు అంగన్వాడీ సిబ్బంది జీతాలు పెంచింది తెలుగుదేశం ప్రభుత్వమే**
**-అంగన్ వాడీల 9 డిమాండ్లను చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నెరవేర్చింది**
**-దశాబ్దాల గ్రాట్యుటీ కలను నిజం చేసింది**
**-58 వేలకు పైగా సిబ్బందికి రూ.75 కోట్లతో 5జీ స్మార్ట్ ఫోన్లు అందించి, వారిని స్మార్ట్ వర్క్ వైపు మళ్లించింది**

**చిలకలూరిపేట మార్చి- 01 లక్ష్యం న్యూస్ )**
అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సంక్షేమంతో పాటు, వారి అభ్యున్నతికి పాటుపడుతున్న ఏకైక నాయకుడు, వారి కష్టం తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమే. ఆరోగ్యకరమైన గ్రామీణ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్ వాడీల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి అందించిన సహకారం అపారం. గతంలో ఏ ప్రభుత్వానికి, పార్టీకి సాధ్యం కాని విధంగా అంగన్వాడీ సిబ్బంది వేతనాలు రెండు సార్లు పెంచిన ఘనత టీడీపీకే దక్కుతుంది.
ఆ ఘనత సంక్షేమానికి ఏమాత్రం తీసిపోని విధంగా నేడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వం అంగన్వాడీల రెట్టింపు సంక్షేమానికి కృషి చేస్తోంది. ఏళ్లకేళ్లుగా అంగన్వాడీలు ఎదురుచూస్తున్న గ్రాట్యుటీ కలను ఎన్డీయే ప్రభుత్వం నిజం చేసింది. గ్రాట్యుటీ చెల్లింపు కోసం 2025 బడ్జెట్లో రూ.20 కోట్లు కేటాయించి అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే చంద్రబాబు ప్రభుత్వం అంగన్ వాడీల దశాబ్దాల కలను నిజం చేసింది.
అంగన్వాడీ సిబ్బందికి ప్రతినెలా 1న ఠంఛన్ గా జీతాలు చెల్లిస్తోంది కూటమి ప్రభుత్వం. రాష్ట్రంలో 58వేలకు పైగా ఉన్న అంగన్వాడీ సిబ్బంది పనితీరు మెరుగుపరిచేందుకు, వారి శ్రమను సులభతరం చేసేందుకు వారికి రూ.75 కోట్ల విలువైన 5జీ స్మార్ట్ ఫోన్లు అందించింది. ఈ స్మార్ట్ ఫోన్ల వల్ల గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్ వాడీ సిబ్బంది అందించే సేవల్లో వేగం.. సమర్థత.. పారదర్శకత పెరిగాయి.

**అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రత్యేక నిధుల కేటాయింపు**

రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లోని మరుగుదొడ్ల నిర్వహణ, తాగునీటి సౌకర్యం కోసం ఒక్కో కేంద్రానికి రూ.86.60 లక్షల వరకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేసింది కూటమి ప్రభుత్వమే. వీటితోపాటు అదనంగా ప్రతి కేంద్రంలో టీవీ, ఆర్వో ప్లాంటు, టీచర్లు, ఆయాలకు 15 రోజులు వేసవి సెలవులు, చిన్నారులకు ప్రత్యేక ఆటవస్తువులు, బోధనోపకరణాలు, బోధనా ఛార్టులతో పాటు, నాణ్యతతో కూడిన హైజీనిక్ వంటపాత్రల్ని అంగన్ వాడీ కేంద్రాలకు



అందించింది కూటమిప్రభుత్వం. రాష్ట్రవ్యాప్తంగా 5వేల అంగన్వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి అంగన్ వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేసిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానికే దక్కుతుంది. త్వరలోనే 5వేల మంది అంగన్వాడీ సహాయకుల్ని నియమించాలని కూటమిసర్కార్ నిర్ణయించింది. అంతేకాకుండా ఇప్పుడున్న కార్యకర్తల్లో అర్హులైనవారికి టీచర్లుగా పదోన్నతులు కల్పించి, పూర్తిస్థాయి వేతనాలు అందించనుంది. ఈ విధంగా అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను పరిష్కరించడం ద్వారా, ప్రజాప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థపట్ల తనకున్న చిత్తశుద్ధిని, అభిమానాన్ని చాటుకుంది. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం. - అర్బన్ సీఐ రమేష్






**చిలకలూరిపేట, మార్చి- 01 (లక్ష్యం న్యూస్)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో మహిళా చైతన్యం వెల్లివిరిసింది. అర్బన్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు, మహిళా పోలీసులు మరియు మహిళా నాయకులు కలిసి భారీ ర్యాలీని నిర్వహించారు.
లిఎన్నార్టీ సెంటర్ నుంచి ఆర్యవైశ్య కళ్యాణమండపం వరకులి ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన కూడలి అయిన ఎన్నార్టీ సెంటర్ వద్ద ప్రారంభమైంది. అక్కడి నుంచి ఆర్యవైశ్య కళ్యాణమండపం వరకు ఉత్సాహంగా కొనసాగింది. మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది మరియు పాఠశాల, కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**గౌరవం - రక్షణ - సాధికారత**

ర్యాలీ పొడవునా మహిళల గౌరవం, రక్షణ, మరియు సాధికారతను చాటిచెప్పే నినాదాలు మిన్నంటాయి. మహిళలకు సమాజంలో దక్కాల్సిన సమాన హక్కుల గురించి అవగాహన కల్పిస్తూ స్లోగన్స్‌తో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు.

**హక్కుల పోరాటం మరియు చైతన్యం**

ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన కోసం సాగుతున్న ఉద్యమాలకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. లింగ సమానత్వం, పునరుత్పత్తి హక్కుల పట్ల అవగాహన పెరగాలని, మహిళలపై జరుగుతున్న హింస మరియు దుర్వినియోగం వంటి సమస్యలను అంతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకులు, మహిళా కౌన్సిలర్, మహిళా పోలీసులు, ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థినీలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం అభివృద్ధికి ధర్మకర్తలు కృషి చేయాలి

**-నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్**
**-ఉభయ నాగేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం**

**కోడూరు మార్చి 10 లక్ష్యం న్యూస్**
: దేవస్థానం అభివృద్ధికి ధర్మకర్తలు కృషి చేయాలని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ కోరారు. ఆదివారం సాయంత్రం కోడూరు మండలం పిట్టల్లంకలోని ఉభయ నాగేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. నూతన ధర్మకర్తల మండలి చైర్మనుగా బండే కొండలరావు, సభ్యులుగా చింతా వరలక్ష్మి, చింతా వెంకటేశ్వరమ్మ, బావిశెట్టి శివ నాగమల్లేశ్వరరావు, కొప్పుల నరసింహారావు, తెనాలి లక్ష్మి రత్నకుమారి, అట్లూరి తులసికృష్ణ, సన్నిధిరాజు స్వర్ణ కుమారిలతో దేవాదాయ శాఖ ఇన్స్ పెక్టర్ కే.శ్రీనివాసరావు, ఈఓ సీహెచ్ సుధాకరరావు ప్రమాణ స్వీకారం చేయించగా, ముఖ్య అతిధి వెంకట్రామ్ వారిని ఘనంగా సత్కరించారు.







నీటి సంఘం ఉపాధ్యక్షులు గాదె భాస్కరరావు అధ్యక్షతన జరిగిన సభలో సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ మర్రె గంగయ్య, మాజీ సర్పంచ్ బడే నాగరాజు, బడే వెంకట్రావు, విశ్వనాధపల్లి దేవస్థానం డైరెక్టర్ తోట సోమశేఖర్, నాయకులు కంచర్లపల్లి వెంకటరమణ, బండే సీతారామయ్య, పూతబోయిన సీతా రత్న సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మకు కుంభాభిషేకం

**విజయవాడ,లక్ష్యం న్యూస్**

కనకదుర్గమ్మ భక్తులకు ముఖ్య గమనిక. విజయవాడ ఇంద్రకీలాద్రిపై మహా కుంభాభిషేకం నిర్వహించనున్నారు. మార్చి 6వ తేదీ నుంచి 8 వరకూ మూడు రోజుల పాటు కనకదుర్గమ్మ ఆలయంలో మహా కుంభాభిషేకం మహోత్సవం జరగనుంది. ఇందుకోసం దుర్గ గుడి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మహాకుంభాభిషేకం 12 ఏళ్లకు ఒకసారి వస్తుందని.. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అధికారులు కోరుతున్నారు. మరోవైపు కుంభాభిషేకంలో ముఖ్యమైన ఘట్టం మార్చి 8వ తేదీ ఉదయం నిర్వహించనున్నారు.విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో మహా కుంభాభిషేకం జరగనుంది. ఇంద్రకీలాద్రిపై జరగనున్న మహా కుంభాభిషేకం మహోత్సవం -2026కు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి 6వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకూ మూడు రోజుల పాటు ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేకం మహోత్సవం జరగనుంది. ఆగమ శాస్త్రాల ప్రకారం 12 ఏళ్లకు ఒకసారి ఇంద్రకీలాద్రిపై మహా కుంభాభిషేకం నిర్వహిస్తారు. 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ పవిత్ర ఆచారం ఆలయ దైవిక శక్తిని పునరుజ్జీవింపజేస్తుందని అర్చకులు, పండితులు చెప్తున్నారు.కనకదుర్గమ్మ ఆలయంపై ఉన్న కలశం మహా విష్ణువు, శివుడు, బ్రహ్మలతో పాటుగా జగన్మాతకు ప్రతీకగా చెప్తుంటారు. మహాకుంభాభిషేకంలో భాగంగా.. పవిత్ర నదులు, సముద్రాల నుంచి సేకరించిన పవిత్ర జలాలను.. యాగశాలలో కలశాలలోకి ఆవాహన చేస్తారు, వీటితో పాటు మంత్రోచ్ఛారణలు, హోమాలు, ఆగమ ప్రక్రియలు శాస్త్రోక్తంగా చేపడతారు. ఈ ఆచారం భక్తులకు, సమాజానికి మంచిని, ఆధ్యాత్మిక శ్రేయస్సును కలగజేస్తుందని విశ్వాసం. మహాకుంభాభిషేకంలో భాగంగా మార్చి 6వ తేదీ గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి. ఆ తర్వాత పుణ్యాహవచనం, దీక్షాధారణ, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆ తర్వాత మూల మంత్ర హవనమ్ కార్యక్రమం ఉంటుంది.మార్చి ఏడో తేదీన అష్టోత్తర కలశస్థాపన కార్యక్రమం నిర్వహిస్తారు. పవిత్ర నదుల నుంచి సేకరించిన జలాలతో ఈ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. అలాగే పీఠ పూజ, ప్రత్యేక హోమం నిర్వహిస్తారు. మార్చి ఎనిమిదో తేదీ ఉదయం 9 గంటల 34 నిమిషాలకు ముఖ్యమైన కుంభాభిషేకం ఉంటుంది. ఆలయ విమాన గోపురంపై పవిత్ర జలాలతో అభిషేకం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి హాజరు కానున్నారు. మహాకుంభాభిషేకం పూర్తైన తర్వాత కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి అనుగ్రహ భాషణం ఉంటుంది. ఈ నేపథ్యంలో 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ వేడుకలో పాల్గొనాలని ఆలయ అధికారులు భక్తులకు విజ్ఞప్తి చేశారు. మహాకుంభాభిషేకం కార్యక్రమం కోసం ఆలయ అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ఈ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఏపీలో క్యాస్ట్ పాలిట్రిక్స్

**కాకినాడ, లక్ష్యం న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా మతపరమైన అంశాలు చర్చకు వస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమం చుట్టూ తిరిగే రాజకీయాలు ఇప్పుడు విశ్వాసాలు, సంప్రదాయాల వైపు వెళ్తున్నాయి. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్ కల్యాణ్ అనుసరిస్తున్న ప్రస్తుత వ్యూహాలపై రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. ఎందుకంటే గతంలో వీరి పాలసీ ఇలా ?ండేది కాదు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి అన్ని వర్గాలను సమదృష్టితో చూసే లౌకిక విధానాన్నే అనుసరించింది. గతంలో బీజేపీతో పొత్తులో ఉన్న సమయంలో కూడా చంద్రబాబు నాయుడు మతపరమైన వివాదాలకు దూరంగా ఉండేవారు. అయితే ఇటీవలి కాలంలో ఆయన తీరులో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ముఖ్యంగా తిరుమల లడ్డూ వివాదం, ఆలయాల నిర్వహణ వంటి అంశాల్లో ఆయన తీసుకుంటున్న స్టాండ్ కమ్యూనల్ పాలిటిక్స్ కు దారితీస్తోందని ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు. పవన్ కల్యాణ్ సైతం సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో చేస్తున్న వ్యాఖ్యానాలు ఈ విమర్శలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మెజారిటీ వర్గమైన హిందువుల ఓట్లను ఏకీకృతం చేయడమే లక్ష్యంగా వీరు అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.తమపై వస్తున్న మత రాజకీయాల విమర్శలను కూటమి నేతలు ఖండిస్తున్నారు. తాము ఏ మతానికి లేదా వర్గానికి వ్యతిరేకం కాదని, కేవలం హిందూ మత విశ్వాసాలను దెబ్బతీసే వ్యక్తులను, వ్యవస్థలను మాత్రమే ప్రశ్నిస్తున్నామని వారు వాదిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాల పై జరిగిన దాడులు, అపచారాల విషయంలో జగన్మోహన్ రెడ్డి మౌనం వహించడమే తమ ఆగ్రహానికి కారణమని వారు చెబుతున్నారు. భక్తి భావం ఉన్న ఏ వ్యక్తికైనా తమ మతాచారాలు కలుషితం అవుతుంటే స్పందించే హక్కు ఉంటుందని, దీనిని రాజకీయంగా చూడటం సరికాదని వారు అభిప్రాయపడుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో క్రైస్తవ సామాజిక వర్గం మొదటి నుండి వైఎస్ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలుస్తోంది. జగన్మోహన్ రెడ్డి తన వ్యక్తిగత విశ్వాసాల కారణంగా ఆ వర్గంలో బలమైన పట్టు సాధించారు. ప్రస్తుతం కూటమి నేతలు చేస్తున్న వ్యాఖ్యానాలు జగన్ ను వ్యక్తిగతంగా టార్గెట్ చేసేలా ఉండటంతో, అది తమ మతంపై దాడిగా క్రైస్తవ వర్గాలు భావించే ప్రమాదం ఉంది. చంద్రబాబు నాయుడు ఏ మతాన్నీ విమర్శించకపోయినా, ఆయన వేస్తున్న నిందలు జగన్ క్రైస్తవ మూలాలను తట్టిలేపేలా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. దీనివల్ల ఆ ఓటు బ్యాంకు మరింత గట్టిగా జగన్ వైపునకు మళ్లే అవకాశం ఉంది. క్రైస్తవ ఓటు బ్యాంకును పూర్తిగా జగన్ కు వదిలేయడం చంద్రబాబుకు ఇష్టం లేదు. గతంలో ఆయన హయాంలో కూడా క్రైస్తవులకు అనేక సంక్షేమ పథకాలు అందించారు. కానీ ఇప్పుడు హిందూత్వ ఎజెండాను బలంగా వినిపించడం వల్ల ఆ వర్గంలో అభద్రతా భావం ఏర్పడే అవకాశం ఉంది. దీనిని అధిగమించడానికి కూటమి నేతలు జాగ్రత్తగా అడుగులు వేయాల్సి ఉంటుంది. జగన్ ను కేవలం ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా మతపరమైన కోణంలో చూపిస్తే, అది ఇతర మైనార్టీ వర్గాలను కూడా దూరం చేసే ప్రమాదం పొంచి ఉంది. అందుకే తాము చేస్తున్న పోరాటం కేవలం ధర్మ పరిరక్షణ కోసమే తప్ప మరే ఇతర మతాన్ని కించపరచడానికి కాదని వారు పదేపదే చెబుతున్నారు. సంక్షేమ పథకాల లబ్ధి పొందుతున్న క్రైస్తవ, మైనార్టీ వర్గాలు చంద్రబాబు మాటలకు ప్రభావితం అవుతారా లేదా జగన్ వైపే నిలబడతారా అనేది తేలాల్సి ఉంది. ఇప్పటి వరకూ జరిగిన పరిణామాలు చూస్తే.. ఏపీ రాజకీయాల్లో కొత్త దారిలో అదే మత దారిలో వెళ్తున్నాయని క్లారిటీ వస్తుంది.

# లోన్ యాప్ ఏజెంట్ల వేధింపులు యువకుడి ఆత్మహత్య

**మేడ్చల్‌లక్ష్యం న్యూస్**

లోన్ యాప్ ఏజెంట్ల వేధింపులు తట్టుకోలేక ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మేడ్చల్ జిల్లా ఘట్కేసర్లో జరిగింది.
పోలీసుల వివరాల ప్రకారం, ఘట్కేసర్కు చెందిన పర్ధాన్ సాయికుమార్ (35)కి ఏడాది క్రితం వివాహం జరిగింది. దంపతులకు ఒక పాప ఉంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా భార్య పేరుమీద లోన్ యాప్ ద్వారా రుణం తీసుకున్నట్లు తెలిసింది. అయితే సకాలంలో రుణం చెల్లించలేకపోవడంతో యాప్ ఏజెంట్లు ఫోన్ కాల్స్, సందేశాల ద్వారా వేధింపులకు దిగినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. లోన్ యాప్ ఏజెంట్లు భార్య ఫోటోలు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు తెలుస్తుంది.
తీవ్ర మనస్థాపానికి గురైన సాయికుమార్, ఘట్ కేసర్ కొండాపూర్ లోని ఒక ప్రైవేట్ వెంచర్ ప్రాంతంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన మంత్రి

**మంచిర్యాలలక్ష్యం న్యూస్**

క్యాతనపల్లి లో ఇటీవల బిఆర్ఎస్ నాయకులు జరిపిన దాడిలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జావిద్ ఖాన్ను రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి మందమర్రి లో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ధైర్యం చెప్పారు. ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.
మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కోసం ఏటీసీ సెంటర్లలో హార్టీకల్చరల్, అగ్రికల్చరల్ కోర్సులను ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ సెంటర్లలో చదివే ప్రతి విద్యార్థికి రూ.2,000 స్కాలర్షిప్ అందిస్తామని చెప్పారు. చెన్నూరు నియోజకవర్గంలో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు మంజూరు చేశామని, రాబోయే ఏప్రిల్ నెలలో మరో 2,000 ఇండ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఇంటింటికి తాగునీరు అందించేందుకు అమృత్ పథకం కింద రూ.100 కోట్లతో పనులు జరుగుతున్నాయని, ఆరు నెలల్లో పూర్తిచేసి ప్రతి ఇంటికి తాగునీరు అందేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఎండాకాలంలో తాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు నీరు అందించాలని సూచించినట్లు చెప్పారు.
గత బిఆర్ఎస్ హయాంలో డ్రైనేజీ కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని ఆరోపించిన మంత్రి గారు, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు.

# హీట్ ఎక్కుతున్న బెంగాల్ రాజకీయం

**కోల్ కత్తా, ఫిబ్రవరి 28,లక్ష్యం న్యూస్**



పశ్చిమ బెంగాల్ రాజకీయ రణరంగం మరోసారి హీటెక్కుతోంది. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం అటు అధికార తృణమూల్ కాంగ్రెస్, ఇటు దూసుకొస్తున్న భారతీయ జనతా పార్టీ మధ్య చావో రేవో తేల్చుకునే పోరు మొదలైంది. పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఎన్నడూ లేని విధంగా ముక్కోణపు పోటీ పోయి, ఇప్పుడు నేరుగా టీఎంసీ వర్సెస్ బీజేపీ మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. 2019 లోక్‌సభ ఎన్నికల నుంచి బెంగాల్‌లో పాగా వేయడమే లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ, ఈసారి రాష్ట్రమంతటా భారీగా కేడర్‌ను మోహరించింది. ముఖ్యంగా ఉత్తర బెంగాల్ మరియు గిరిజన ప్రాంతాల్లో బీజేపీ పట్టు పెంచుకుంటూ వస్తోంది. ప్రధాని మోదీ, అమిత్ షా వంటి అగ్రనేతలు బెంగాల్‌ను ఒక ప్రతిష్టాత్మక యుద్ధంగా భావించి ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. హిందూ ఓట్ల పోలరైజేషన్ తమకు కలిసొస్తుందని బీజేపీ బలంగా నమ్ముతోంది.మరోవైపు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బెంగాల్ కుమార్తెను అనే సెంటిమెంట్‌తో ప్రజల్లోకి వెళ్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లక్ష్మీర్ భండార్ వంటి సంక్షేమ పథకాలు మహిళా ఓటర్లను కట్టిపడేశాయి. అయితే, సందేశ్‌ఖాలీ వంటి ఘటనలు, టీఎంసీ స్థానిక నాయకులపై వస్తున్న అవినీతి ఆరోపణలు మమతా ప్రభుత్వానికి కొంత ఇబ్బందికరంగా మారాయి. ముస్లిం ఓటు బ్యాంకు చెల్లాచెదురు కాకుండా చూసుకోవడం మమతకు ఇప్పుడు కీలకం. ఈసారి ఎన్నికల్లో దీదీ తన వ్యక్తిగత చరిష్మాపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు.ఒకప్పుడు బెంగాల్‌ను దశాబ్దాల పాటు ఏలిన కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీల పరిస్థితి దయనీయంగా మారింది. ఈ రెండు పార్టీలు మనుగడ కోసం పోరాడుతున్నాయి. లెఫ్ట్ పార్టీల ఓటు బ్యాంకు ఇప్పటికే పెద్ద ఎత్తున బీజేపీ వైపు మళ్లిపోయింది. యువతను ఆకట్టుకోవడానికి కమ్యూనిస్టులు కొత్త ముఖాలను రంగంలోకి దించుతున్నా, అది ఎన్నికల ఫలితాల్లో సీట్లుగా మారడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీ కేవలం మాల్దా, ముర్షిదాబాద్ వంటి కొన్ని పాకెట్లకే పరిమితం కానుంది. బీజేపీకి ఈసారి అధికారంలోకి రావడానికి గతంలో కంటే ఎక్కువ అవకాశాలు ఉన్నాయని స్థానిక సర్వేలు చెబుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన అసంతృప్తిని ఓట్లుగా మలుచుకోవడంలో కాషాయ దళం సక్సెస్ అయితే బెంగాల్ చరిత్ర మారుతుంది. అయితే, మమతా బెనర్జీని తక్కువ అంచనా వేయలేం. ఎన్నికల సమయంలో ఆమె చేసే పోరాట పటిమ, వీధి పోరాటాలు చివరి నిమిషంలో ఫలితాలను తారుమారు చేయగలవు. బెంగాల్ పీఠం ఎవరిదనేది ఈసారి అతి తక్కువ ఓట్ల శాతంతో తేలేలా ఉంది. బీజేపీ దండయాత్ర ఫలించి కోటను స్వాధీనం చేసుకుంటుందా.. లేక మమత తన బెంగాల్ టైగర్ ఇమేజ్‌తో హ్యాట్రిక్ కొడుతుందా అనేది దేశవ్యాప్తంగా ఉత్కంఠను రేపుతోంది.

# మండలిలో మంటలు

**విజయవాడ, లక్ష్యం న్యూస్**ఏపీలో మండలి సమావేశాలు ఇంట్రెస్టింగ్‌గా నడుస్తున్నాయి. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అయినా..ఇప్పుడు కూటమి పవర్‌లో ఉండగా..మండలిలో మాత్రమే చర్చ జరుగుతుండటం ఆసక్తికరంగా మారింది. 2020లో మండలిలో టీడీపీ బలంగా ఉండేది. అప్పుడు అసెంబ్లీలో వైసీపీకి 151 సీట్లు ఉండటంతో వార్ వన్ సైడ్ అన్నట్లుగా సమావేశాలు నడిచాయి. టీడీపీ సభకు వెళ్లినా గొడవ జరగడం, వాకౌట్‌లు అంటూ నిరసన వ్యక్తం చేయడం నడిచేవి. దీంతో సంఖ్యాపరంగా అప్పుడు వైసీపీ అసెంబ్లీలో బలంగా ఉండటంతో వారిదే అప్పర్ హ్యాండ్‌గా ఉండేది.అదే సమయంలో మండలిలో మాత్రం అప్పుడు టీడీపీ బలంగా ఉంటూ పోరాడుతూ వచ్చింది. అప్పుడు టీడీపీకి మండలిలో ఎమ్మెల్సీల బలం ఉండటంతో పాటు ఛైర్మన్ కూడా ఆ పార్టీ నియమించిన వ్యక్తి ఉండటంతో..పెద్దల సభలో వైసీపీ దూకుడును అడ్డుకోగలిగింది. అమరావతి బిల్లును వైసీపీ ప్రభుత్వం అసెంబ్లీలో పాస్ చేసినా..మండలికి వచ్చేసరికి టీడీపీ బ్రేకులు వేయడంతో ఆగిపోయింది. దీంతో ఒకానొక సమయంలో అప్పటి వైసీపీ సర్కార్ మండలిని రద్దు చేసే ఆలోచన కూడా చేసింది.ఇప్పుడు సీన్ మారింది. సీట్లు కూడా మారాయి. విపక్షంలో ఉన్న వైసీపీ అసెంబ్లీకి వెళ్లడం లేదు. మండలిలో మాత్రం తమకున్న బలంతో స్ట్రాంగ్ వాయిస్ వినిపించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో 164 సీట్లతో బలంగా ఉన్న కూటమి అక్కడ తమ వాయిస్‌ను వినిపిస్తూ, వైసీపీ తప్పులను ఎత్తిచూపుతోంది. మండలిలో వైసీపీ బలంగా ఉండటంతో..కూటమి సర్కార్ ఏం చేసినా అడ్డుకుంటుండంతో కూటమికి అక్కడ సవాల్‌గా మారింది. కల్తీ నెయ్యిపై చర్చ సందర్భంగా..రచ్చ రచ్చ అయింది. కల్తీ నెయ్యి అంశంపై షార్ట్ డిస్కషన్‌కు ఛైర్మన్ మోషేన్ రాజు అనుమతించారు. వైసీపీ సభ్యుడు పి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడేందుకు అవకాశమిచ్చారు. అయితే స్వల్పకాలిక చర్చ కోసం వైసీపీ నోటీసు ఇవ్వకపోయినా..ఆ పార్టీ సభ్యుడికి మాట్లాడే అవకాశమిచ్చారంటూ టీడీపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిందిసేమ్‌టైమ్ దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి కల్తీ నెయ్యి అంశంపై ప్రకటన చేసేందుకు లేచి నిలబడ్డారు. అయినా మండలి ఛైర్మన్..వైసీపీ సభ్యుడికే లఘు చర్చను ప్రారంభించే అవకాశం ఇచ్చారంటూ టీడీపీ మరోసారి అబ్జక్షన్స్ వ్యక్తం చేసింది. ఈ సమయంలో మంత్రి పయ్యావుల కేశవ్, మండలి ఛైర్మన్ మోషేన్ రాజు మధ్య తీవ్ర వాదనలు జరిగాయి. వైసీపీ ఇవ్వని నోటీసును ఇచ్చినట్లుగా భావించి లఘు చర్చకు అనుమతించడమే కాకుండా, ప్రభుత్వం తరఫున ప్రకటనకు నిరాకరించడం సరైంది కాదంటూ..టీడీపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ వాదోపవాదాలు, అధికార-విపక్ష సభ్యుల ఆందోళనలతో మండలిలో గందరగోళం ఏర్పడింది. చర్చ జరగకుండానే సభ వాయిదా పడింది.అయితే ఇప్పుడు మండలిలో వైసీపీకి మెజార్టీ ఉంది. పైగా మండలి ఛైర్మన్ మోషేన్ రాజు కూడా వైసీపీ హయాంలో నియమించబడ్డారు. దీంతో పెద్దల సభలో ఆ పార్టీ అప్పర్ హ్యాండ్ సాధించే ప్రయత్నం చేస్తుందన్న చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే షార్ట్ డిస్కషన్‌పై నిబంధనలు పక్కన పెట్టి మండలి ఛైర్మన్ వ్యవహరించారని టీడీపీ ఆరోపిస్తుంది. మోషేన్ రాజు మాత్రం..అధికార పక్షం అలిగేషన్స్‌ను తప్పుబడుతున్నారు. నోటీస్ విషయంలో పక్కదారి పట్టించేలా మాట్లాడటం సరికాదంటున్నారు. దీంతో మండలిలో కూటమి వర్సెస్ వైసీపీ ఫైట్ ఆసక్తికరంగా మారింది.మరోవైపు మండలిలో అప్పర్ హ్యాండ్ సాధించేందుకు కూటమి ప్లాన్స్ చేస్తుంది. ఇప్పటికే ఆరుగురు వైసీపీ ఎమ్మెల్సీలు కూటమి పార్టీల్లో చేరారు. ఇందులో ఐదుగురు రాజీనామా చేయగా..స్పీకర్ వారికి నోటీసులు ఇచ్చి వివరణ తీసుకుంటున్నారు. ఈ ఐదుగురి రాజీనామాలను మండలి ఛైర్మన్ ఆమోదిస్తే..ఆ సీట్లు కూటమి ఖాతాలోకి వెళ్లనున్నాయి. అప్పుడు మండలిలో కూటమి బలం పెరగనుంది. తర్వాత మరికొంతమంది వైసీపీ ఎమ్మెల్సీలను కూడా ఫ్యాన్ స్విచ్చాఫ్ చేసి కూటమి గూటికి చేరేందుకు రెడీగా ఉన్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. సేమ్‌టైమ్ కొందరు ఎమ్మెల్సీల పదవీకాలం కూడా ముగియనుంది. ఈ సీట్లు కూడా కూటమినే కైవసం చేసుకోనుంది. ఏదైనా మండలిలో జరుగుతున్న ఫైట్..పొలిటికల్ హాట్ టాపిక్‌గా..పబ్లిక్ అటెన్షన్‌ను గ్రాబ్ చేసేలా ఉందనడంలో డౌటే లేదు.

# ప్రకాశంలో ఐరన్ ఓర్ నిల్వలు

**ఒంగోలు,లక్ష్యం న్యూస్**

ఏపీలోని ప్రకాశం జిల్లాలో ఇనుప ఖనిజం నిల్వలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. మాగ్నటైట్ నిల్వలు ఉన్నట్లు ప్రాథమికంగా తేలటంతో.. జియోలాజికల్ టీమ్స్ రంగంలోకి దిగాయి. మాగ్నటైట్ నిల్వలు ఎంతమేరకు ఉన్నాయనే దానిపై డ్రిల్లింగ్ పనులు చేపట్టాయి. ప్రాథమిక అంచనా మేరకు ప్రకాశం జిల్లాలో భారీగా ఇనుప ఖనిజం నిల్వలు ఉన్నట్లు తేలితే.. ఏపీ మైనింగ్ రంగానికి ఓ బిగ్ బూస్ట్ కానుందని అధికారులు చెప్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాలో ఇనుప ఖనిజం నిక్షేపాలు ఉన్నట్లు ప్రాథమిక అధ్యయనాలు వెల్లడించాయి. భూ ఉపరితలం కిందిభాగంలో మాగ్నటైట్ నిల్వలు గణనీయమైన స్థాయిలో ఉన్నట్లు ప్రాథమిక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మాగ్నటైట్ ఖనిజం పరిధి, లోతు, నాణ్యతను అంచనా వేయడానికి జియోలాజికల్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించాయి. ప్రకాశం జిల్లాలోని ఎంపిక చేసిన మండలాల్లో డ్రిల్లింగ్ కార్యకలాపాలను నిర్వహించాయి. ప్రకాశం జిల్లాలో సేకరించిన మాగ్నెటైట్ నమూనాలలో ఇనుము 18 నుంచి 25 శాతం వరకు ఉందని నిపుణులు తెలిపారు. సాధారణంగా దీనిని లోగ్రేడ్ ఐరన్ ఓర్‌గా పిలుస్తుంటారు. అయితే ప్రాసెసింగ్ చేసిన తర్వాత పారిశ్రామిక అవసరాలకు ఉపయోగపడుతుందని నిపుణులు చెప్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ప్రకాశం జిల్లాలో సుమారుగా 800 మిలియన్ టన్నుల మాగ్నటైట్ నిల్వలు ఉన్నట్లు అంచనా.అయితే ఎంత మొత్తంలో మాగ్నటైట్ నిల్వలు ఉన్నాయి, వాణిజ్య పరమైన ఉపయోగాలు వంటి అంశాలపై మరింత స్పష్టత కోసం జియోలాజికల్ మ్యాపింగ్, ఫీజబులిటీ అధ్యయనాలు జరుగుతున్నాయి. ప్రాథమిక అంచనాలు నిజమై ప్రకాశం జిల్లాలో గణనీయమైన స్థాయిలో మాగ్నటైట్ నిల్వలు ఉన్నట్లు తేలితే ప్రకాశం జిల్లా ఏపీ ఖనిజ రంగానికి గణనీయమైన సహాయకారిగా మారుతుందని అధికారులు చెప్తున్నారు. మరోవైపు మాగ్నటైట్ అన్వేషణ కోసం ప్రైవేట్ ఉక్కు దిగ్గజం ఏంచి స్టీల్ బిడ్ గెలుచుకుంది. పైలట్ స్టడీ కింద ఈ ప్రక్రియను వేగవంతం చేసింది. మరోవైపు ఖనిజాలను ముడి పదార్థం రూపంలో ఎగుమతి చేయబోమని అధికారులు చెప్తున్నారు.ధాతువును శుద్ధి చేయడానికి, మలినాలను తొలగించడానికి, ఇనుము శాతాన్ని పెంచడంతో పాటుగా లోగ్రేడ్ మాగ్నటైట్‌ను ఉక్కు తయారీకి అనువైన హైగ్రేడ్ పదార్థంగా మార్చడానికి జిల్లాలో బెనిఫిషియేషన్ ప్లాంట్ ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనివలన ఆర్థికపరమైన కార్యకలాపాలు పెరగటంతో పాటుగా స్థానిక యువతకు ఉపాధి కలుగుతుందని అధికారులు చెప్తున్నారు.మరోవైపు ఈ ప్రాజెక్ట్ అమలులోకి వచ్చిన తర్వాత రవాణా, ప్రాసెసింగ్ సౌకర్యాలతో సహా మౌలిక సదుపాయాల అభివృద్ధి ఊపందుకుంటుందని వెల్లడించారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు ఇంకా ఖనిజాన్ని కనుగొనే దశలోనే ఉందని.. మైనింగ్‌కు ముందు అనుమతులు, పర్యావరణ అధ్యయనాలు, ప్రజా సంప్రదింపులు ఉంటాయని అధికారులు వెల్లడించారు

# మార్చి మండే ఎండలు..



**విశాఖపట్టణం, లక్ష్యం న్యూస్**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకున్నాయి. అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో మూడ్రోజుల నుంచి పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షాలు కురుస్తున్నాయి. దక్షిణ అంతర్గత కర్ణాటక ప్రాంతం నుంచి మహారాష్ట్రలోని మార్వాడా వరకు వ్యాపించి ఉన్న ద్రోణి వాయువ్య దిశగా కదులుతుంది. దీని ప్రభావంతో శుక్రవారం సంగారెడ్డి, రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ణి ప్రభావంతో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉండి, కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో 4.36 సెంటీమీటర్ల మేర అత్యధిక వర్షపాతం నమోదైంది. మహబూబాబాద్ జిల్లా గూడూరులో అత్యల్పంగా 1.38 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇక సిద్దిపేట, వికారాబాద్, వరంగల్, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, జయశంకర్ భూపాలపల్లి వంటి పలు జిల్లాల్లో మోస్తరు వర్షం కురిసింది. ఈ అకాల వర్షాలకు రైతులు దారుణంగా నష్టపోతున్నారు. పలు జిల్లాల్లో మొక్కజొన్న, శనగ, జొన్న పంటలు నేలకొరిగాయి. గింజ పాలు పోసుకునే దశలో మొక్కజొన్న నేలవాలడంతో ఎదుగుదల కష్టమని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెబుతున్నారు. పలు ప్రాంతాల్లో శుద్ధి చేసి ఆరబెట్టిన పసుపు గాలివానకు తడిసిపోయింది. శనివారం నుంచి వాతావరణం సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఉంది. ఉక్కపోతలు కూడా రేపట్నుంచి మొదలవుతాయని వాతావరణ కేంద్రం వివరించింది. ప్రస్తుతం రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 33 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 21గా నమోదవుతున్నాయి. మార్చి 1 నుంచి ఎండలు మండిపోతాయని జనాలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P.
and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO